# ప్రజాశక్తి

శనివారం 15 జులై 2023 | 8 పేజీలు





ఎన్‌టిఆర్ | కృష్ణా


# కొండెక్కిన ధరలు

- సెంచరీ చేరిన టమోటా
- రైతు బజార్లలో సబ్సిడీతో విక్రయాలు

**ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి**

కూరగాయల ధరలు కొండెక్కాయి. టమోటా ధర 'సెంచరీ' కొట్టింది. దీంతో రైతు బజార్ల ద్వారా తగ్గింపుధరలతో టమోటాను విక్రయించాల్సి వస్తోంది. విజయవాడ రైతు బజార్లలో కిలో టమోటో ధర రూ.99కి చేరుకోగా, బయట మార్కెట్లలో రూ.110 నుంచి రూ.120 వరకు పలుకుతోంది. మే మొదటి వారంలో రూ.14 వరకు ఉన్న టమోటో అదే మాసం నెలాఖరు నాటికి రూ.27కి చేరుకుంది. జూన్లోలో కూడా పెరుగుతూనే పోయింది. జూన్ 1న రూ.30 ఉన్న ధర నెలాఖరుకు రూ.80లకు చేరుకుంది. అక్కడ నుంచి కొండెక్కి కూర్చుంది. దీంతో సబ్సిడీ రేట్లకు టమోటోను అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కిలో టమోటో రూ.50లకు అందిస్తోంది. జూన్ 30 నుంచి దీనిని అమలు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. అయితే తక్కువ మొత్తాల్లో సరుకు దిగుమతి చేసుకోవడం వల్ల ప్రజలకు అందు బాటులోకి ఉంచలేకపోతున్నారు.

ఎన్టీఆర్ జిల్లాకు గురువారం కేవలం 10 టన్నుల లోడు మాత్రమే వచ్చినట్లు చెబుతున్నారు. మామూలు రోజుల్లో విజయవాడలోని రైతు బజార్ల ద్వారా 45 నుంచి 50 టన్నుల వరకు దిగుమతి చేసుకుంటారు. ఇక బయట మార్కెట్లతో కలిపి సుమారు 120 టన్నుల వరకు డిమాండ్ ఉంటుంది. ఇంత డిమాండ్ ఉన్న నేపథ్యంలో జిల్లా మొత్తానికి కలిపి 10 టన్నులు ఏలా సరిపోతాయనే ప్రశ్నలు ప్రజల నుంచి ఉత్పన్నమవుతున్నాయి. మరోవైపు రైతు బజార్ల ద్వారా సబ్సిడీకి అందిస్తున్న టమోటోల కోసం క్యూలో ఎక్కువ సమయం నిలబడాల్సి వస్తోంది. అయినా నిరాశే మిగులుతోంది. రైతు బజార్లు తెరచిన గంటలోపే ఖాళీ అవుతుండటంతో వినియోగదారులు దిగాలు పడుతున్నారు. మదనపల్లె, పలమనేరుతోపాటు అనంతపురం తదితర ప్రాంతాల నుంచి టమోటోలను ఇక్కడకు దిగుమతి చేసుకుంటున్నారు. వర్షాల కారణంగా పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్నాటకలో కూడా టమోటలకు డిమాండ్ ఉండటంతో చిత్తూరు, అనంతపురం జిల్లాల నుంచే ఎగుమతి చేసుకుంటున్నారు. దీనికితోడు టమాటా పండే ప్రాంతాల్లో వర్షాలు కురుస్తుండటం వల్ల బురదలో కాపు కోయడం కష్టంగా మారుతోంది. అందువల్ల తక్కువ మొత్తాల్లో సరుకు వస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో మరో 20 రోజులపాటు అధిక ధరలు కొనసాగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉంటే మిర్చి కూడా అధిక రేటు పలుకుతోంది. కిలో మిర్చిని రూ.80 నుంచి రూ.90 వరకు విక్రయిస్తున్నారు. స్థానికంగా పంట అందుబాటులో లేక పోవడంతోపాటు దిగుమతి చేసుకునే ప్రాంతాలైన మైదుకూరు, కడపలో కూడా వర్షాల కారణంగా ధరలు పెరిగాయని అధికారులు చెబుతున్నారు.

| కూరగాయల పేరు | కిలో ధర (రూ.ల్లో) |
|---|---|
| టమాటో | 99 |
| వంకాయ | 20 |
| బెండ | 25 |
| పచ్చి మిర్చి | 80 |
| కాకర | 50 |
| బీర | 34 |
| కాలీఫ్లవర్(1) | 40 |
| క్యాబేజీ | 24 |
| క్యారెట్ | 40 |
| దొండ | 16 |
| బంగాళాదుంప | 24 |
| గోరు చుక్కుడు | 28 |
| దోస | 30 |
| నాటు చిక్కుడు | 75 |
| చామదుంపలు | 34 |

## ధరలు తగ్గించాలని ఐద్వా నిరసన

**ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్**

పెరిగిన కూరగాయలు, నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఐద్వా సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో గురువారం 62వ డివిజన్ ప్రకాష్ నగర్, రాజీవ్ నగర్లలో నిరసన తెలిపారు. తలపై కూరగాయలు పెట్టికుని వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఫ్లెక్సీలు చేతబట్టి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాల్లో ఐద్వా సెంట్రల్ కార్యదర్శి జి.ఝాన్సీ మాట్లాడుతూ రేషన్ డిపోల ద్వారా 14 రకాల నిత్యావసర సరుకులను ఇవ్వాలని, ధరలను నియంత్రించాలని డిమాండ్ చేశారు.




ఈకార్యక్రమంలో బి.అమ్ములు, సిహెచ్. అరుణ, విజయ, నాగమణి పాల్గొన్నారు.



సమీక్షలో మాట్లాడుతున్న జిల్లా ఇన్చార్జి మంత్రి ఆర్‌కె.రోజా

## గుర్రపు డెక్క తొలగింపులో నిర్లక్ష్యం

### 'పామర్రు' సమీక్షలో ఇన్చార్జి మంత్రి రోజాకు ప్రజాప్రతినిధుల ఫిర్యాదు

**ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) :** గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల సమాచారం స్థానిక ప్రజాప్రతినిధులకు తప్పనిసరిగా తెలియజేయాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక యువజన సర్వీసులు, కృష్ణాజిల్లా ఇన్చార్జి మంత్రి ఆర్కే రోజా అధికారులకు సూచించారు. పామర్రు నియోజకవర్గస్థాయి సమీక్ష సమావేశం మంత్రి రోజా అధ్యక్షతన శుక్రవారం పామర్రు ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్, మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య నాని, జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ పాల్గొన్న ఈ సమావేశంలో తొలుత నియోజకవర్గంలో వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతిని పిపిటి ప్రజెంటేషన్ ద్వారా మంత్రి సమీక్షించారు. అనంతరం పామర్రు శాసనసభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు పలు సమస్యలను మంత్రికి వివరించారు. సాగునీటి కాల్వలు, డ్రైన్లలో గుర్రపు డెక్క తూడు తొలగింపు పనులు ఆలస్యంగా చేపడుతున్నందున రైతులు నష్టపోతున్నారని, ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిధులు కోరారు. జల వనరుల శాఖ అధికారులు వివరణ ఇవ్వాలని మంత్రి కోరగా, సమావేశానికి ఇరిగేషన్ అధికారులెవరు హాజరు కాకపోవడంతో మంత్రి ఆగ్రహం వ్యక్తంచేశారు. హాజరు కాకపోవడానికి కారణాలపై అధికారులను వివరణ కోరాలన్నారు. చాలా తక్కువకు టెండర్లు వేయడంతో సకాలంలో పనులు చేపట్టడంలేదని ఎంఎల్ఎ కైలే పేర్కొన్నారు. ఇలాంటి గుత్తేదారులను బ్లాక్ లిస్టులో పెట్టాలని కలెక్టర్‌కు సూచించారు. మార్చిలోనే టెండర్లు పిలిచి ఏప్రిల్, మేలలో తూటు, గుర్రపుడెక్క నివారణకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. గ్రామాల్లో పనులు జరుగుతున్న

(మిగతా 6లో)




ఆర్‌కె అంతిమయాత్ర దృశ్యం

## ఉద్యమ స్ఫూర్తి ఆర్‌కె : నేతల నివాళి

**ప్రజాశక్తి - విజయవాడ :** సిపిఎం నగర సీనియర్ నాయకులు రాజమహేంద్రవరపు కోటేశ్వరరావు (ఆర్‌కె) అంత్యక్రియలు శుక్రవారం జరిగాయి. స్థానిక స్వర్గపురిలోని గ్యాస్ క్రిమిటోరియంలో దహన సంస్కారాలు జరిగాయి. రజకవీధి నుంచి బయలుదేరిన అంతిమయాత్ర జిఎస్‌రాజు రోడ్డు, ఏలూరు రోడ్డు, బందర్ రోడ్డు మీదుగా కృష్ణలంక జాతీయ రహదారి నుంచి స్వర్గపురికి చేరుకుంది. అనంతరం స్వర్గపురిలో సంతాప సభ జరిగింది. ఆర్‌కెను కడసారి చూసేందుకు దుర్గాపురం రజక వీధిలో ఉన్న ఆయన స్వగృహం వద్దకు సిపిఎం, సిఐటియు, ఎస్‌డబ్ల్యుఎఫ్ తదితర ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలి వచ్చారు. ఆర్‌కె భౌతికకాయంపై పుష్పగుచ్చాలుంచి ఘనం నివాళులర్పించారు. ఆర్‌కె భార్య సరోజనీ, కుమార్తెలు మణి, రాజ్యలక్ష్మి, కుమా రుడు నాగమల్లేశ్వరరావులను సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్. బాబూరావు ఓదార్చారు. పార్టీ అండగా ఉంటుందని ధైర్యం

(మిగతా 6లో)



బిఎస్ రావుకు నివాళులర్పిస్తున్న చంద్రబాబు, బాబూరావు

## బిఎస్ రావుకు ప్రముఖుల నివాళి

నేడు అంత్యక్రియలు

వార్త మెయిన్‌లో

## నిర్మాణ రంగ పురోగతికి ప్రభుత్వం చేయూత

- ఎంఎల్‌ఎలు మల్లాది, వెలంపల్లి
- నెరెడ్కో ప్రాపర్టీ షో ప్రారంభం

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** నిర్మాణ రంగ పురోగతికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, సెంట్రల్ ఎంఎల్ఎ మల్లాది విష్ణు వర్ధన్ అన్నారు. భవన నిర్మాణ రంగానికి ఉపకరించే విధానాలను అమలు చేయటంలో ప్రభుత్వం ముందుంటుందన్నారు. విజయవాడ ఎ ప్లస్ కన్వేన్షన్ సెంటర్‌లో శుక్రవారం నారెడ్కో ప్రాపర్టీ ఎక్స్ పోను ఆయన ప్రారంభించారు. ఈ ప్రదర్శన మూడు రోజులపాటు జరగనుండగా, ఉమ్మడి కష్ణా, తూర్పు , పశ్చిమ గోదావరి జిల్లాలకు నిర్దేశించిన సెంట్రల్ జోన్ నేతత్వంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా మల్లాది మట్లాడుతూ ఇంటి కొనుగోలుదారులకు అన్ని సేవలు ఒకేచోట దొరికేలా ప్రాపర్టీ షోలు



నారెడ్కో ప్రాపర్టీ ఎక్స్ పోను ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ మల్లాది విష్ణు, చిత్రంలో ఎంఎల్ఎ వెలంపల్లి, మేయర్ రాయన భాగ్యలక్ష్మి తదితరులు

ఏర్పాటు చేయటం మంచి పరిణామమన్నారు. మాజీమంత్రి వెలంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత స్నేహపూర్వక ప్రభుత్వం...అన్ని వర్గాలకు మేలు జరిగేలా నిర్ణయం తీసుకుంటోందన్నారు. నెరెడ్కో ప్రాపర్టీ షోను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని

(మిగతా 6లో)

## నందిగామలో డాక్టర్ బి.ఎస్.రావుకు నివాళి



**ప్రజాశక్తి- నందిగామ :** శ్రీ చైతన్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ బి ఎస్ రావు అకాల మరణం విద్యా రంగ చరిత్రలో ఒక చీకటి రోజని నందిగామ శ్రీ చైతన్య ప్రిన్సిపల్ గుప్తా ప్రదీప్ అన్నారు. శుక్రవారం నందిగామ శ్రీ చైతన్య పాఠశాల ఆవరణలో జరిగిన సంతాప సభలో ఆయన మాట్లాడుతూ బి.ఎస్.రావు ఎన్నో కలలు కని ఆ కలలను సాకారం చేస్తూ ఇటుక ఇటుక పేర్చుకుంటూ ఇంతటి విద్యా సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసి కొన్ని లక్షల మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపి ఈ రోజున హఠాత్తుగా దూరమవటం మా అందరికీ కూడా జీర్ణించుకోలేని విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ. వినోద్ కుమార్, డీన్ . రవికుమార్, వైస్ ప్రిన్సిపల్ వరుణ్ ,ప్రైమరీ ఇంచార్జ్ వందన, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి .జ్యోతి పాల్గొన్నారు.

## ఎంపిపి బషీర్ చర్యలకు ఖండన

**ప్రజాశక్తి- నందిగామ :** గత రెండురోజుల క్రితం పెండ్యాల గ్రామంలో జనాసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని చెప్పులతో కొట్టించి తగులబెట్టించిన కంచికచర్ల అధికార వైసిపి ఎంపీపీ మలక్ బషీర్ దుశ్చర్యలను నందిగామ నియోజకవర్గం కాపునాడు అధ్యక్షులు సూర్య సత్యనారాయణ శుక్రవారం ఖండించారు. బాధ్యత కలిగిన ప్రజా ప్రతినిధి ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడడం అత్యంత హేయమైన చర్య అన్నారు.

## నేడు జగనన్న సురక్ష

**ప్రజాశక్తి - నందిగామ :** నందిగామ పురపాలక సంఘ పట్టణ పరిధిలో ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "జగనన్న సురక్షా" కార్యక్రమం 15వ తేదీ శనివారం 6వ సచివాలయంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ఎస్ జై రామ్ శుక్రవారం తెలిపారు.

## 17న వాహనాలకు వేలంపాట

**ప్రజాశక్తి-నందిగామ :** ఈనెల 17వ తేదీన నందిగామ స్పెషల్ ఎన్ఫోర్సుమెంట్ స్టేషన్ వద్ద వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు వేలం పాటలు నిర్వహించబడునని నంది గామ స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎన్.ఇంద్రజిత్ శుక్రవారం తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు వారి పర్యవేక్షణలో ఈ వేలం పాటలు నిర్వహించబడునని చెప్పారు. వేలంపాటలో పాల్గొన్న పాటదారులు రూ.5 వేలు ధరావత్తు డిపాజిట్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాశక్తి-నందిగామ :** వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని నందిగామ ప్రభుత్వ ఆస్పత్రి సూపరిన్ టెండెంట్ డా.సత్యనారాయణ పేర్కొన్నారు. వర్షాకాలంలో కలుషిత ఆహారం తీసుకోవటం, పారిశుధ్య లోపం వల్ల అంటు వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. సీజనల్ వ్యాధులల్లో భాగంగా ఎక్కువ మంది వాంతులు, విరోచనాలు ఎక్కువగా వస్తున్నాయని చెప్పారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శ్రద్ధ పాటించాలని సూచించారు.

## నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

**ప్రజాశక్తి - వత్సవాయి :** మండలంలోని కన్నెవీడు గ్రామంలో శనివారం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కొమరగిరి రవీంద్ర భరద్వాజ్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిన్నమనేని సిద్దార్థ హాస్పిటల్ మరియు మక్కపేట కొమరగిరి ట్రస్ట్, శ్రీ సాయి సెంచరీ హై స్కూల్ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలు నుండి మధ్యాహ్నం 1 గంట వరకు. ఈ మెగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరిసర ప్రాంత గ్రామాల ప్రజలకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఆపరేషన్ అవసరం అయిన వారికి అదే రోజు ప్రత్యేక బస్‌లో తీసుకొని వెళ్ళి ఉచితంగా ఆపరేషన్ చేయించి తిరిగి పంపటం జరుగుతుంది.

## 17న వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు వేలం

**ప్రజాశక్తి - జగ్గయ్యపేట:** జగ్గయ్యపేట స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో వారు 2019 బి 20, 2021బి 22 వివిధ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ కేసులలో పట్టుబడ్డ 20 ద్విచక్ర వాహనాలు, 3 ఆటోలు, ఒకటి అశోక్ లేలాండ్ దోస్తులను ఈనెల 17వ తేదీ ఉదయం 10 గంటలకు జగ్గయ్యపేట ఎక్సైజ్ స్టేషన్‌లో వేలం పాటలు నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సిఐ జి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ వేలం పాటలో పాల్గొనదలచిన వారు ద్విచక్ర వాహనాలకు 3000 రూపాయలు, ఆటోలకు 4000 రూపాయలు, నాలుగు చక్రాల వాహనానికి 5000 రూపాయలు ముందుగా జమ చేసి, వాహనాన్ని పాడుకున్న అనంతరం వాహనం రుసుము మరియు టాక్స్ 18 శాతం జీఎస్టీని వెంటనే చెల్లించాలని తెలిపారు.

## ఓట్ల నమోదుపై బిఎల్‌ఒలకు శిక్షణ

**ప్రజాశక్తి - జగ్గయ్యపేట:** ఓట్ల నమోదుపై ఇంటింటి సర్వే బూత్ లెవల్ అదికారులకు పూర్తిగా అవగాహన ఉండాలని ఎన్టీఆర్ జిల్లా రెవెన్యూ అధికారి మోహన్ కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎస్ వి ఎస్ కళ్యాణ మండపంలో శుక్రవారం ఇంటింటి సర్వేపై బూత్ లెవల్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్టీఆర్ జిల్లా రెవిన్యూ అధికారి మోహన్ కుమార్ మాట్లాడుతూ ఓట్లు నమోదుపై బూత్ లెవెల్ ఆఫీసర్లు ఇంటింటికి తిరిగి సర్వే చేయాలని, ఓట్లల తొలగింపునకు ఫామ్ నెంబర్ 7ను ఉపయోగించాలని, మరణించిన, వలస వెళ్లిన వారి ఓట్లను తొలగించాలన్నారు. ఓట్లలో అడ్రస్ మార్పు కుటుంబ సభ్యులు వేరువేరుగా ఉన్న వయసులో తేడా ఉన్న అన్ని వివరాలను సరి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో ఏ రవీందర్ రావు, మున్సిపల్ కమిషనర్ మల్లేశ్వరరావు, తదితర అధికారులు, బి ఎల్ ఓ లు పాల్గొన్నారు.



## పాక్షికంగా మంచినీరు సరఫరా

**ప్రజాశక్తి-విజయవాడ :** స్థానిక కెఎల్‌రావు హెడ్ వాటర్ వర్క్స్ వద్ద విద్యుత్ లైన్ల మరమ్మత్తుల కారణంగా విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో శుక్రవారం సాయంత్రం నుంచి శనివారం ఉదయం వరకు మంచినీటి సరఫరా పాక్షికంగా ఇవ్వడం జరుగుతుందని నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్‌పుండ్కర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ...విజయవాడ నగరపాలక సంస్థ హెడ్ వాటర్ వర్క్స్ వద్ద ఉన్న ఎపిసిపిడిసిఎల్ సంస్థ విద్యుత్ లైన్ల మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరా పాక్షికంగా సరఫరా చేయబడుతుందన్నారు. విద్యుత్ అంతరాయం కారణంగా కే.ఎల్ రావు హెడ్ వాటర్ వర్క్స్‌లో నీటిని శుద్ధి చేసి సరఫరా చేయడానికి శుక్రవారం సాయంత్రం నుంచి శనివారం ఉదయం వరకు నగరంలోని 64 డివిజన్లలో నీటి సరఫరా కూడా పాక్షికంగా జరుగుతుందన్నారు. విద్యుత్ సరఫరా పూర్తిగా పునరుద్ధించిన తరువాత పూర్తి స్థాయిలో నీటి సరఫరా చేయుబడునని, దీనికి నగర ప్రజలు సహకరించాలని కోరారు.

## నగరంలో సిద్ధార్థ ఫైన్ జ్యూయలరీ ఎగ్జిబిషన్

**ప్రారంభించిన సినీ తారలు జయసుధ, కుష్బు**



**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** జ్యూయలరీ పరిశ్రమలో కొత్తగా ప్రవేశిస్తున్న సిద్దార్థ ఫైన్ జ్యూయలరీ వారు నగరంలోని హొటల్ నోవాటెల్‌లో శుక్రవారం గోల్డ్ అండ్ డైమండ్ జ్యూయలరీ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. ఈప్రదర్శనను ప్రముఖ హీరోయిన్లు జయసుధ, కుష్బు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్యూయలరీ రంగంలోకి అడుగుపెట్టిన సిద్దార్థ ఫైన్ జ్యూయలరీ సంస్థ విజయవాడ నగర వాసులకు పరిచయం చేసేందుకు నగరంలో ప్రదర్శన ఏర్పాటు చేశారని నగర వాసులు న ద్వి ని యో గ ం చేసుకోవాలని కోరారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ నాగిని ప్రసాద్ వేమూరి మాట్లాడుతూ తాము కస్టమర్లకు అత్యంత అద్భుతమైన డైమండ్, గోల్డ్ జ్యూయలరీలో విస్తృతమైన శ్రేణి డిజైన్లను పరిచయం చేస్తున్నామని తెలిపారు. సిద్దార్థ ఫైన్ జ్యూయలరీలో నాణ్యతతో కూడిన డైమండ్స్‌ను పోటీ రహిత అద్భుతమైన సొగసులను ఇచ్చేలా తీర్చిదిద్దినట్లు తెలిపారు. త్వరలోనే విజయవాడ, హైదరాబాద్ నగరంలో సిద్ధార్థ ఫైన్ జ్యూయలరీ షోరూమ్‌లను ప్రారంభించనున్నట్లు తెలిపారు.

## అక్రమ మద్యం తరలిస్తున్న వాహనం స్వాధీనం



**ప్రజాశక్తి - జగ్గయ్యపేట:** మండలంలోని గరికపాడు చెక్ పోస్ట్ వద్ద గురువారం రాత్రి తెలంగాణ నుండి అక్రమ మద్యం రవాణాని నివారించడంలో భాగంగా టాప్ కల్ ఇండియన్ విస్కీ 12 ఫుల్ బాటిల్స్‌ను మారుతి బ్రిజా కారు వాహనం నుండి అక్రమంగా మద్యాన్ని తరలిస్తుండగా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ ఉన్నతాధికారులు, గరికపాడు చెక్ పోస్ట్ సిఐ డివి శ్రీహరి ఆదేశానుసారంగా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు చెక్ పోస్ట్ వద్ద పట్టుకున్నారు. ఈ వాహనం హైదరాబాద్ కుక్కట్‌పల్లికి చెందిన ఒక్క బ్యాంకు ఎంప్లాయిదని గరికపాడు చెక్ పోస్ట్ సిఐ డివి శ్రీహరి తెలిపారు. పట్టుబడిన వాహనాన్ని, బాటిల్స్‌ని, వ్యక్తిని జగ్గయ్యపేట పట్టణం తొర్రగుంట పాలెంలో గల స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీస్‌కి తరలించారు. వాహనంలో దొరికిన టాప్ కల్ ఇండియన్ విస్కీ 12 ఫుల్ బాటిల్స్‌ను, వాహనాన్ని మరియు అక్రమ తరలింపుకి కారుకుడైన వాహనదారుని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఈ కార్యక్రమంలో చెక్ పోస్ట్ ఇన్ ఛార్జ్ యస్.ఐ యం రాంప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ ఉమామహేశ్వరరావులు ఉన్నారు.

## పుస్తకాలు, యూనిఫాం ఇవ్వాలని వినతి

**ప్రజాశక్తి - కంచికచర్ల :** ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫాం అందజేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ నందిగామ డివిజన్ కార్యదర్శి పి.గోపి నాయక్ ఆధ్వర్యంలో పలువురు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ షేక్ నాగులు మీరాకు వినతిపత్రం అందజేశారు. విద్యా సంవత్సరం ప్రారంభించి నెల రోజులు గడిచినా నేటికీ ప్రభుత్వం పాఠశాలలు, కళాశాలలో చదివే విద్యార్థులకు సగం మందికి ఇంకా పాఠ్య పుస్తకాలు, యూనిఫాం అందలేదన్నారు. విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి టెస్ట్ బుక్స్ యూనిఫామ్ అందజేయాలని ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలి. పెండింగ్లో ఉన్న విద్యా దీవెన వసతి దీవెన బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 77 రద్దుచేసి పీజీ విద్యార్థులకు విద్యా దీవెన వసతి దీవెన అమలు చేయాలి. ఎయిడెడ్ విద్యాసంస్థల్లో జీవో నెంబర్ 35ను రద్దుచేసి ఖాళీగా వున్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న నాడు నేడు పనులు పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మాధవ్, రాము, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల మేలు కోసమే జగనన్న సురక్ష

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** ప్రజలకు మేలు చేసేందుకే జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తు న్నామని పశ్చిమ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు చెప్పారు. శుక్రవారం స్థానిక పశ్చిమ నియోజక వర్గంలోని 47,48వ డివిజన్‌లలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వెలంపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని అర్హులకు సంబంధిత ధవీకరణ పత్రాలను అందించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ నేరుగా ఇంటి వద్దనే 11రకాల ధవీకరణ పత్రాలు ఇస్తున్నామన్నారు. అర్హత వుంటే చాలు అన్ని పథకాలు ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, స్థానిక కార్పొరేటర్లు గోదావరి బాబు గంగా, ఆత్తులూరి ఆదిలక్ష్మి పెద్దబాబు, డివిజన్ నాయకులు కార్య కర్తలు, సచివాలయం కన్వీనర్లు పాల్గొన్నారు.



## దేవాదాయ శాఖకు పోతిన మహేష్ లేఖ

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** విజయవాడ పాత శివాలయం శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి ఆలయంలో గత ఈవో హేమలతాదేవిపై దేవాదాయ శాఖ అధికారులు జరిపిన విచారణలోని వాస్తవాలను బహిర్గతం చేయాలని దేవాదాయశాఖ అధికారులకు జనసేన నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ శుక్రవారం బహిరంగలేఖ రాసినట్లు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. రెండు ఎకరాల భూమి ఎవరి అనుమతితో అమ్మకం చేశారు. ఆ భూమి దేవాదాయ శాఖదని, 25,38,43 రిజిస్టర్లో నమోదు అయి ఉన్నాయి కదా. ఒకే బిల్లు రెండుసార్లు పెట్టి డబ్బులు కొట్టేసిన మాట నిజమా కాదా? ఆలయ అభివద్ధి కోసం కేటాయించిన రూ.90 లక్షలలో జరిగిన అవినీతి ఎంత? గత ఈవో హేమలతా దేవి అవినీతి అక్రమాలను విచారణ చేసిన ఏసీ శాంతి, డిసి విజయరాజు, ఆర్ జె సి సురేష్ బాబు ఏం నిగ్గు తేల్చారు. నివేదికను ఎందుకు బహిరంగపరచడం లేదని లేఖలో పోతిన ప్రశ్నించారు. ఈవో హేమలతదేవి పై విజిలెన్స్ విచారణ చేయకుండా దేవాదాయ శాఖ మాత్రమే విచారణ చేస్తుంది వారికి క్లీన్ చిట్ ఇచ్చేందుకేనా? అంటూ ఆ లేఖలో పోతిన ప్రశ్నలు సంధించారు.

## క్రమశిక్షణతో మెలగాలి

**ప్రజాశక్తి - తిరువూరు :** విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా చదువుతూ క్రమశిక్షణతో మెలగాలని గ్రామ సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శి డి.కష్ణకుమారి సూచించారు. తిరువూరు మండలంలోని గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ ప్రధానో పాధ్యాయులు వి.సాయిరాం, ఉపాధ్యాయులు ఎం.రాంప్రదీప్, ఎస్.రాజేంద్ర ప్రసాద్, బి.రాము తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకాలు వితరణ

**ప్రజాశక్తి - తిరువూరు :** స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం నుండి ప్రారంభించిన మహిళ కళాశాల విద్యార్థునులకు సుమారు రూ.4 వేలు విలువ గల రసాయన శాస్త్రం పాఠ్యపుస్తకాలను మధీన మెడికల్ షాపు యజమాని షేక్.యాసిన్ శుక్రవా రం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పిఎస్ఎన్ రాజు, అధ్యాపకులు అప్పారావు, మల్లికార్జునరావు పాల్గొన్నారు .

## నూతన ఎంఇఒకి శుభాకాంక్షలు

**ప్రజాశక్తి - గంపలగూడెం:** శుక్రవారం నూతనంగా గంపలగూడెం మండల విద్యాశాఖ అధికారి -1 గా ఏ. శ్యాంసుందర్రావు పదవి బాధ్యతలు చేపట్టారు. తన కార్యాలయంలో స్థానిక పిఆర్టియు శాఖ కలసి శుభాకాంక్షలు తెలిపింది. అనంతరం శాలువాతో సత్కరించి, విద్యాశాఖకు మంచి పేరు తేవాలని కాంక్షించారు. అధ్యక్ష కార్యదర్శులు ఎం జయసీలనరావు, అట్లూరి సుధాకర్ రెడ్డి, మరియు సభ్యులు పాల్గొన్నారు.

## అనాధ వృద్ధురాలికి అంత్యక్రియలు

**ప్రజాశక్తి కంచికచర్ల :** అనారోగ్యం, వయోభారంతో మృతి చెందిన అనాధ వద్ధ మహిళ పార్థీవ దేహానికి కంచికచర్ల ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి మీర్జావలి దహన సంస్కారాలు నిర్వహించారు. స్థానిక జుజ్జూరు రోడ్డులో దేవిరెడ్డి వారి వీధిలో నివాసముంటున్న మంగమ్మ (75), వయోభారంతో పాటు అనారోగ్యంతో గురువారం మృతి చెందింది. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న గ్రామ ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి మీర్జావలి పంచాయతీ సిబ్బందితో కలిసి మృతదేహం వద్దకు వెళ్ళారు. ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం అందించారు. మృతురాలు అనాధ కావటంతో ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు, కార్యదర్శి మీర్జావలి ఇరువురు ఆమె దహన సంస్కారాలకు ఏర్పాటు చేశారు. పంచాయతీ సిబ్బందితో కలిసి ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు, కార్యదర్శి మీర్జావలి స్మశానం వరకు ఆమె పాడె మోశారు. మృత దేహంపై పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్మశాన వాటికలో. దగ్గరుండి ఆమె దహన సంస్కారాలు నిర్వహించారు.

## మహాశక్తి ప్రారంభానికి తరలిన తెలుగు మహిళలు

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో తెలుగు మహిళ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడి చేతుల మీదుగా ప్రతిష్టాత్మకంగా మహాశక్తి కార్యక్రమం ప్రారంభోత్సవ కార్యక్రమానికి బుద్దా వెంకన్న కార్యాలయం నుంచి శుక్రవారం పయనమైన తెలుగు మహిళలకు 52వ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి) జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి సాదరబోయిన ఏడుకొండలు, నాయకులు కాంద్రేకుల రవీంద్ర, నాగోతి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 3
శనివారం 15 జులై 2023

# కృష్ణ కుటుంబానికి న్యాయం చేయాలని ఆందోళన

**ప్రజాశక్తి-గుడివాడ :** ముదినేపల్లి మండలం చిగురుకోట గ్రామంలో ఉన్న మీనా ఎంటర్ప్రైజెస్ ఫ్యాక్టరీ నందు గురువారం ప్రమాదానికి గురై చనిపోయిన సరిపల్లి కృష్ణ(32) కుటుంబానికి న్యాయం చేయాలని సిఐటియు ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి డి. ఎన్. వి. డి. ప్రసాద్ డిమాండ్ చేశారు. చనిపోయిన కృష్ణ మతదేహాన్ని శుక్రవారం గుడివాడ ప్రభుత్వ ఆఫీసర్ ఆసుపత్రి వద్ద సిఐటియు కృష్ణా జిల్లా కార్యదర్శి ఆర్ సి పి రెడ్డి, ఏలూరు జిల్లా నాయకులు జై.గోపి లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిపి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ మతుడికి భార్య, 8 నెలల కుమారుడు ఉన్నారన్నారు. ఫ్యాక్టరీ ఆవరణలో డ్యూటీలో ఉండగా సారేపల్లి కష్ణకు కరెంట్ షాక్ తగలడంతో అస్వస్థతకు గురి కావడంతో, యాజమాన్యం కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వకుండా రాత్రి 9 గంటల వరకు స్థానిక ఆర్ ఎం పి వైద్యుల చుట్టూ తిప్పి మెరుగైన వైద్యం అందకపోవడంతో సరిపల్లి కష్ణ చనిపోయాడన్నారు. కుటుంబ సభ్యులు, సహచర కార్మికులకు తర్వాత ఎప్పుడో సమాచారం తెలిపారని అన్నారు. మీనా ఎంటర్ప్రైజెస్ ఫ్యాక్టరీ నందు ఫస్ట్ ఎయిడ్ సౌకర్యం గాని, అంబులెన్స్ గాని లేవని కనీస సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయలేదని అన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత కూడా మెరుగైన వైద్యం అందించకపోవడంతో సరిపల్లి కష్ణ చనిపోయాడని అన్నారు. ఫ్యాక్టరీస్ ఇన్స్పెక్టర్లు, కార్మిక శాఖ అధికారులు తక్షణమే స్పందించి మతుడి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గతంలో పోరస్ ఫ్యాక్టరీ ప్రమాదంలో ఇచ్చిన విధంగా 50 లక్షలు నష్టపరిహారం మతుడి కుటుంబానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మీనా ఎంటర్ ప్రైజెస్ ఫ్యాక్టరీ సరైన అనుమతులు లేకుండా, కార్మికులకు ఎటువంటి రక్షణ చర్యలు చేపట్టకుండా యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగి 24 గంటలు గడిచిన అధికారులు గానీ యాజ మాన్యం గానీ స్పందించలేదని మతుడి కుటుంబానికి న్యాయం జరగకపోతే,సిఐటియుగా ఆందోళనకు దిగాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్సిపి రెడ్డి, బాబ్జీ, బంధువులు తదితరులు పాల్గొన్నారు.


గుడివాడ ప్రభుత్వాసుపత్రి వద్ద ఆందోళన చేస్తున్న సిఐటియు నాయకులు, మృతుని బంధువులు

## వరకట్న వేధింపుల కేసు కొట్టివేత

**ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ :** బందరు తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్.ఎన్ గొల్లపాలెం గ్రామానికి చెందిన వివాహిత ఇచ్చిన ఫిర్యాదు పై నమోదైన వరకట్న వేధింపు కేసునీ కొట్టివేస్తూ మచిలీపట్నం స్పెషల్ మొబైల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శుక్రవారం తీర్పు చెప్పారు. బందరు మండలం ఎస్.ఎన్ గొల్లపాలెం గ్రామానికి చెందిన గణేష్ న శ్రీనివాస రావుకు బిందు మాధవితో 2002లో వివాహం జరిగింది. వారికి అబ్బాయి కూడా జన్మించాడు.తనను అధిక కట్నం కోసం వేధింపులకు గురి చేస్తున్నారని, తనను కొట్టి గాయపరిచారని 2015 ఫిబ్రవరి 12వ తేదీన తన భర్త శ్రీనివాసరావు, బావ గణేషన వెంకటేశ్వరరావు, తోటి కోడలు ఎస్.ఎన్ గొల్లపాలెం మాజీ సర్పంచ్ గణేషన లక్ష్మి నాంచారమ్మ, గణేష్ యామినిపై బందరు తాలుకా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. 8 సంవత్సరాల పాటు జరిగిన విచారణ అనంతరం నిందితులపై నేరం రుజువు కాకపోవడంతో కేసు కొట్టివేస్తూ న్యాయమూర్తి శుక్రవారం తీర్పు చెప్పారు.

## హత్య కేసు కొట్టివేత

**ప్రజాశక్తి-గన్నవరం :** ఉంగుటూరు మండలం పెద్దఅవుటపల్లి వద్ద రహదారిపై జరిగిన ముగ్గురి హత్య కేసును విజయవాడ ఏడవ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు కొట్టి వేస్తూ శుక్రవారం తీర్పు చెప్పింది. హత్యకు సంబంధించి సరైన అధారాలు సమర్పించ లేదని కోర్టు పేర్కొంది. 9 ఏళ్ల పాటు సుదీర్ఘంగా కోర్టు విచారణ సాగింది. నిందితులుగా ఉన్నవారని నిర్ధోషులుగా తేలుస్తూ తీర్పు చెప్పింది. దీనికి సంబంధించి వివరాల్లోకి వెళితే...2014లో పశ్చిమ గోదావరి జిల్లా పినకడిమికి చెందిన గంధం నాగేశ్వరరావు, అతని ఇద్దరు కొడుకులు పగిడి మారయ్య, చిన మారయ్యలు ముంబై నుంచి గన్నవరం విమానాశ్రయం చేరుకున్నారు. గన్నవరం విమానశ్రయం నుంచి కారులో పినకడిమి వెళుతుండగా ఢిల్లీకి చెందిన కిరాయి హంతకులు పిస్తోళ్లతో కాల్చి దారుణంగా హత్య చేశారు. 2014లో త్రిపుల్ మర్డర్ కేసు హత్య రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగించింది. అప్పట్లో విజయవాడ డిపిసిగా ఉన్న తప్సిల్ ఇక్బాల్ కేసు ప్రతిష్టాత్మకంగా తీసుకుని తన పోలీసు బందంతో ఉత్తరపదేశ్, ఢిల్లీ వెళ్లి కరుడుకట్టిన కిరాయి హంత కులను పట్టుకున్నారు. అప్పట్టో విజయవాడ పోలీసులు పై దాడికి ప్రయత్నించారు. చాకచాక్యంగా ఎదుర్కొని హంతకులను పట్టుకున్నారు. కేసు విచారణలో పోలీసులు పూర్తిస్థాయిలో ఆధారాలు చూపించలేని పరిస్థితుల్లో కేసు కొట్టి వేశారు.

## ఎంఇఒగా బాధ్యతల స్వీకారం

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** గుడ్లవల్లేరు మండల ఇన్చార్జి ఎంఈఓ 1 గా జి జగన్ మోహన్ రావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. మండలంలోని అంగలూరు ప్రభుత్వ బాలికల హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న జి జగన్ మోహన్ రావు మండల విద్యాశాఖ అధికారి నియమితులు కావడంతో బాధ్యతలు స్వీకరించారు. ఆయన ను ప్రస్తుతం ఎం ఈ ఓ 2 గా పనిచేస్తున్న జి గోపాలరావు, మండల ఉపాధ్యాయులు, సీఆర్పీలు అభినందనలు తెలిపారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి


సర్టిఫికెట్లు అందిస్తున్న మంత్రి జోగి రమేష్

**ప్రజాశక్తి గూడూరు :** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించడమే జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర గహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ పేర్కొన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం అమలులో భాగంగా శుక్రవారం ఆయన గూడూరు మండలంలోని ఆకులమన్నాడు, అదేవిధంగా బంటుమిల్లి మండలంలోని ఫైర్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో పాల్గొని అర్హులైన వారికి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆకులమన్నాడు సచివాలయ పరిధిలో వివిధ ధ్రువీకరణ పత్రాల కోసం 619 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 614 మందికి అవసరమైన ధ్రువీకరణ పత్రాలను అందించామన్నారు. అదేవిధంగా బంటుమిల్లి మండలంలోని సచివాలయం-1 పరిధిలో 454 మంది దరఖాస్తు చేసుకోగా 450 మందికి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను అందించినట్లు మంత్రి తెలిపారు. జెడ్పీటీసీలు వేముల సురేష్ రంగబాబు, మలిసెట్టి వెంకటరమణ, ఎంపీపీలు సంగా మధుసూదన రావు, వెలివెల చినబాబు, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కారుమంచి కామేశ్వరరావు, ఎంపిడిఓలు డి.సుబ్బారావు, స్వర్ణ భారతీ, తహశీల్దార్లు విజయ్ ప్రసాద్ పాల్గొన్నారు.

## మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణ

**ప్రజాశక్తి-ఘంటసాల :** ఘంటసాల కషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వరి పంట సాగులో అధిక దిగుబడులకు మేలైన యాజమాన్య పద్ధతులపై కోరమాండల్ మన గ్రోమోర్ స్టోర్ మేనేజర్స్ కు కెవికె శాస్త్రవేత్త డా.ఎం. వెంకటలక్ష్మి శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటలక్ష్మి వరి విత్తన మోతాదు, విత్తన శుద్ధి, ఎరువుల యాజమాన్యం, కలుపు యాజమాన్యం మరియు దిగుబడులు గురించి వివరించారు. కెవికె ప్రొగ్రామ్ కో-ఆర్డినేటర్ డా.పి.శ్రీలత కెవికెలో జరిగే వివిధ అంశాలను గురించి క్షుణ్ణంగా తెలియజేశారు. విస్తరణ విభాగం శాస్త్రవేత్త డా.బి.నవీన్ రైతు ఉత్పాదక సంఘాలు, ప్రస్తుత సహజ మార్పుని బట్టి రైతు ఆలోచన విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ మేనేజర్ ఎం.సురేష్, జోనల్ హెచ్.ఆర్ షన్ మక్, మార్కెటింగ్ మేనేజర్ ఎస్.భానుప్రకాష్, జోనల్ ట్రైనర్ డా.కె.అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి చర్యలు : వంశీ

**ప్రజాశక్తి-గన్నవరం :** గన్నవరం మండలం మాదల వారిగూడెం, చనుపల్లివారిగూడెం గ్రామాలలో గన్నవరం శాసనసభ్యులు డా.వల్లభనేని వంశీ పర్యటించారు. విజయవాడ-నూజివీడు ఆర్ అండ్ బి రహదారి నుండి మాదలవారిగూడెం గ్రామానికి వెళ్ళు ప్రధాన రహదారిని పరిశీలించి ఆగస్ట్ నెలాఖరులోగా రహదారి నిర్మాణం పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. తదుపరి గ్రామంలో ఇటీవల మరణించిన తుల్లిమిల్లి చినరోశయ్య, రామినీడు సూర్యనారాయణ కుటుంబాలను పరామర్శించి వారి చిత్రపటాలవద్ద నివాళులర్పించారు. అనంతరం చనుపల్లివారిగూడెం గ్రామంలో జగనన్న కాలనీలను పరిశీలించి అతి త్వరలో సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ అనగాని రవి, జడ్.పి.టి.సి అన్నవరపు ఎలిజబెత్ రాణి, కోఆప్షన్ మెంబర్ మహమ్మద్ గౌసాని, మండలపార్టీ అధ్యక్షులు పడమట సురేష్, కైలే శివకుమార్ పాల్గొన్నారు.

## డెంగ్యూ నివారణపై అవగాహన ర్యాలీ

**పెనమలూరు :** పెనమలూరు నియోజకవర్గం కంకిపాడు మండలం ఈడుపుగల్లు లోని గాంధీ నగర్లో డెంగ్యూ వ్యాధి వలన వచ్చే నష్టాలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పిల్లలు, ఉపాధ్యాయులు, అంగన్వాడి స్కూల్ టీచర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్తాల్మిక్ ఆఫీసర్వి వి రాజేష్ కుమార్, హెచ్ఎం నాగ మల్లేశ్వరి, మార్తమ్మ, రాజ కుమారి, ఆశాలు జయలక్ష్మి, కనకదుర్గ పాల్గొన్నారు.

## సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలు పంపిణీ

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** పశుసంవర్ధక శాఖ గుడ్లవల్లేరు వారి ఆధ్వర్యంలో పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా పశు పోషకులకు ఎన్ఎల్ఎం వారి ద్వారా శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. స్థానిక పశువుల సంత ప్రాంగణం వద్ద ఏర్పాటుచేసిన ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎం ఎస్ ఎ దివాకర్ మాట్లాడుతూ జిల్లాలో సి ఎస్ హెచ్ 24 హైబ్రిడ్ జొన్న రకానికి చెందిన విత్తనాలను 75 శాతం సబ్సిడీతో రెండువేల మంది పశు పోషకులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే పలు రకాల పశుగ్రాస ఆవశ్యకత, వాటిలో ఉన్న పోషక విలువలు తదుపరి పశుగ్రాసం వల్ల పునరుత్పత్తి పెంపుదల గూర్చి వివరించారు. పశు పోషకులతో కలిసి పశుగ్రాస క్షేత్రాలు సందర్శించి, పశు గ్రాస విత్తనములను పశుపోషకులకు సబ్సిడీపై అందించారు. ఈ కార్యక్రమంలో ఉపసంచాలకులు డాక్టర్ జగన్నాథరావు, పశు వైద్యాధికారులు, పాల్గొన్నారు.

## ప్రమాద సూచికలు ఏర్పాటు చేయండి

**ప్రజాశక్తి-గుడివాడ :** స్థానిక గుడివాడ కంకిపాడు రోడ్లో కల్వర్టు స్లాబ్కి పెద్ద గుంట పడటంతో వాహనాలు ఆ గుంటలో పడి తీవ్ర ఇబ్బందిలు పడతున్నారని, అధికారులు ఇప్పటికైనకనీసం ప్రమాద సూచికలైనా ఏర్పాటు చేయాలని జనసేన నాయకుడు మాచర్ల రామకృష్ణ (ఆర్.కె) అన్నారు. శుక్రవారం విజయవాడ కంకిపాడు రోడ్డులో ఉన్న కల్వర్టుకు పెద్ద రంధ్రం పడడంతో వాహనదారులు జనసేన నాయకుడు ఆర్కె బారీగేట్ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రోడ్డులోని కల్వర్టుకు రంధ్రం పడిందని మున్సిపల్ అధికారులకు తెలిజేసినా పట్టించు కోలేదన్నారు. మున్సిపల్ అధికారులు వెంటనే రోడ్డుని మరమ్మతులు చేయలని కోరారు.

పాతకక్షల నేపథ్యంలో

## వ్యక్తిని హత్య చేసిన బాలుడు

- కత్తితో సహా పోలీస్స్టేషన్లో లొంగుబాటు



**ప్రజాశక్తి-ఉయ్యూరు :** పాత కక్షలు నేపథ్యంలో ఓ వ్యక్తిని బాలుడు హత్య చేసిన సంఘటన ఉయ్యూరు పట్టణం బైపాస్రోడ్లో శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. ఉయ్యూరు పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పమిడిముక్కల మండలం గురజాడ గ్రామానికి చెందిన జంపాన జ్ఞానేశ్వర్ గౌడ్ (47) పట్టణ పరిధిలో బైపాస్ రోడ్లో ఉన్న ఓ రైతుకు చెందిన పొలాన్ని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నారు. ఈ క్రమంలో ఉయ్యూరు పట్టణానికి చెందిన బాలుడు తండ్రి ఆ పొలం పక్కనే కౌలు భూమి సాగు చేస్తున్నారు. ఈ క్రమంలో వారి ఇరువురు మధ్య గత కొన్నాళ్లుగా వివాదం జరుగుతోంది. ఈ నేపథ్యంలో పొలం వద్ద వ్యవసాయ పనులు చేసుకునేందుకు వచ్చిన జ్ఞానేశ్వర్ గౌడ్ ను అదును చూసి మాటువేసి నవీన్ కత్తితో నరికి హత్య చేశాడు. అనంతరం నవీన్ వెంటనే కత్తితో వెళ్లి పోలీస్స్టేషన్లో లొంగిపోయాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్ఐ వీరప్రసాద్ తెలిపారు. అనంతరం మృతదేహానికి పంచనామా నిర్వహించారు. కాగా గురజాడకు చెందిన జ్ఞానేశ్వర్ గౌడ్ ఇటీవలే ఉయ్యూరు పట్టణం బైపాస్ రోడ్లో గల అయ్యప్ప స్వామి గుడి ప్రాంతంలో ఓ అపార్ట్మెంట్లో అద్దెకుంటున్నాడు.

## విద్యుత్ షాక్తో వ్యక్తి మృతి

**ప్రజాశక్తి-గుడివాడ :** విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి చెందిన సంఘటన నందివాడ మండలంలోని చోటు చేసుకుంది. సేకరించిన వివారల ప్రకారం శుక్రవారం నందివాడ మండలంలోని రుద్రపాక శివారు గోపాలపురంకు చెందిన దుంపల పెద్దిరాజు(57) శుక్రవారం ఇంటిలోని మోటర్ వేసేందుకు స్విచ్ చేయగా విద్యుత్ షాక్కు గురిఅయినట్లు అయన కుమార్డు నాగరాజు తెలిపాడు. 108 వాహనం ద్వార గుడివాడ ప్రభుత్వం ఏరియా అసుపత్రికి తీసుకెళ్లగా వైద్యులు మృతి చెందినట్లు తెలపడంతో పోస్టుమాస్టర్ నిర్వహించారు. నందివాడ పోలీసులు కేసు నమెదు చేసి దార్యప్తు చేస్తున్నారు.

## బైక్ల చోరీ కేసులో నిందితుల అరెస్టు

**ప్రజాశక్తి-బంటుమిల్లి :** మోటార్ సైకిల్ దొంగిలించిన కేసులో ఐదుగురి వ్యక్తులను అరెస్ట్ చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు బందర్ డి.ఎస్.పి మాధవరెడ్డి తెలిపారు. శుక్రవారం బంటుమిల్లి పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బంటుమిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని అత్తమూరు గ్రామంలో నేషనల్ హైవే మనీ మేశ్వరం రోడ్డు వద్ద వెహికల్ చెకింగ్ చేస్తుండగా ఐదుగురు వ్యక్తులు నెంబర్ ప్లేట్లు, ధ్రువ పత్రాలు లేని మోటార్ సైకిల్ తో అనుమానాస్పదంగా తిరుగుతుండగా వారిని పట్టుకున్నారని అన్నారు. అవనిగడ్డ మండలం వేకనూరు గ్రామానికి చెందిన తుంగల శ్రీనివాస్ రామానుజన్ ప్రస్తుతం గుణదలలో నివాసముంటున్నాడని, అతను చెడు వ్యసనాలకు బానిసై గతంలో అనేక మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడ్డాడని డిఎస్పి తెలిపారు. ఇతనిపై కూచిపూడి, పామర్రు, కలిదిండి, పెడన, గూడూరు, బంటుమిల్లి విజయవాడ ఎస్ఆర్ పేట, పటమట, పెనమలూరు మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడడంతో ఆయా పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయ్యాయని డిఎస్పి తెలిపారు. గత వారం రోజులు నుండి పూర్తిగా విచారణ చేస్తే వివిధ చోట్ల రామానుజన్ దొంగిలించిన 27 బైకులును స్వాధీనం చేసుకున్నామని వీటి విలువ సుమారు 15 లక్షల వరకు ఉంటుందని ఆయన అన్నారు. ఐదుగురు నిందితులను చాకచక్యంగా పట్టుకున్న ఎస్సై పైడి బాబును వారి సిబ్బంది ఏఎస్ఐ ప్రసాద్, పి హరిబాబు, ఎండి యూనస్, బి జనార్ధన్, జీపు డ్రైవర్ వెంకన్నకు రివార్డ్ ఇవ్వడం జరిగిందని డిఎస్పి తెలిపారు.



## గీతాంజలి విద్యార్థికి ట్రిపుల్ ఐటి సీటు



**ప్రజాశక్తి - రెడ్డిగూడెం :** రెడ్డిగూడెం గీతాంజలి హైస్కూల్ విద్యార్థిని వేల్పుల చరితకు ట్రిపుల్ ఐటిలో ప్రవేశానికి అర్హత సాధించినట్లు గీతాంజలి హైస్కూల్ డైరెక్టర్ కె.కోటిరెడ్డి తెలిపారు. ట్రిపుల్ ఐటీ సీటు సాధించిన చరితను ప్రిన్సిపాల్ మల్లికార్జున రెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.





## వస్త్రలత శ్రామిక మహిళలకు సౌకర్యాలు కల్పించాలని వినతి

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** విజయవాడ వస్త్రలతలో పనిచేసే శ్రామిక మహిళలకు భోజనశాల, మంచినీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ ఏ.కమల డిమాండ్ చేశారు. శుక్రవారం షాప్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) విజయవాడ వెస్ట్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో, వస్త్రలత అసోసియేషన్ కార్యదర్శి కె.అనిల్ కుమార్‌కి సౌకర్యాలు కల్పించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ ఏ కమల మాట్లాడుతూ వస్త్రలతలో వివిధ దుకాణాల్లో పనిచేసే శ్రామిక మహిళలకు కేటాయించిన భోజనశాల చాలా అధ్వానంగా చెత్తా చెదారంతో నిండిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం తాగడానికి మంచినీరు కూడా లేదని ఆమె అన్నారు. వెంటనే మహిళలకు కేటాయించిన షెడ్డును రిపేర్ చేయించి చెత్తాచెదారం తొలగించాలని మంచినీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని ఆమె అసోసియేషన్ కార్యదర్శి అయిన కె.అనిల్ కుమార్‌ని కోరారు.. అందుకు ఆయన స్పందిస్తూ, ఒక నెల రోజులు టైం ఇవ్వాలని, తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలన్నిటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ సిటీ సిఐటియు నాయకులు సూరిబాబు, షాప్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎస్. కె బాబుఖాన్, శ్రామిక మహిళలు దుర్గ, కవిత, కీర్తి, భారతి, కరీమున్నీసా తదితరులు పాల్గొన్నారు.

## వెలంపల్లిని విమర్శించే స్థాయి పోతినకు లేదు



**ప్రజాశక్తి - భవానీపురం :** పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యేగా రెండు సార్లు గెలిచిన వెలంపల్లి శ్రీనివాస రావుని విమర్శించే స్థాయి జనసేన పార్టీ నాయకులు పోతిన మహేష్‌కు లేదని దుర్గగుడి పాలకమండలి సభ్యులు కట్టా సత్తెయ్య విమర్శించారు. భవానీపురంలోని ఊర్మిళానగర్‌లో గల తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ అన్ని కులాలకు పార్టీలో ఉన్నతమైన స్థానాలు కల్పించి పదవులను ఇస్తున్నటువంటి నాయకుడు తమ ఎమ్మెల్యే శ్రీనన్నను కించపరచేలా మాట్లాడితే సహించేది లేదని సత్తెయ్య అన్నారు. ఎస్సీ కులానికి చెందినటువంటి తనను రాష్ట్రంలో అతి పెద్ద ఆలయాల్లో రెండోదైన దుర్గమ్మ దేవస్థానంలో పాలకవర్గ సభ్యుడిగా నియమించిన ఘనత శీనన్నదని అన్నారు. పోతిన మహేష్ రాజకీయాల్లో ముందు కార్పొరేటర్‌గా తనపై పోటీ చేసి గెలవాలని సవాల్ విసిరారు. ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు పై అవాకులు చెవాకులు పేలితే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

## జీవాల పెంపకంపై మెళకువలు పాటించాలి



**ప్రజాశక్తి - తిరువూరు :** గొర్రెలు, మేకల యాజమాన్య భాగంగా జీవాల కొనుగోలు, యాజమాన్య పద్ధతులు, గొర్రెల కాపరులు పాటించవలసిన మెళుకువలపై పశు సంవర్ధక శాఖ డాక్టర్ వి.గోపిచంద్, డిడి సాయిగోపాల్ పెంపకందారులకు వివరించారు. మండలంలోని మునకళ్ల గ్రామంలో గొర్రెల మేకల పెంపకాలకు అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. జీవాల పునరుత్పత్తి, గొర్రె పిల్లలా సంరక్షణ, చిన్న జీవాల పాకలు, పొట్టేల పిల్లల పెంపకం ద్వారా ఆదాయ మార్గాలు, పశుగ్రాసం, వలస నివారణ చర్యలు, సైలేజ్ తయారీ, పరాన్న జీవుల నివారణ, వ్యాధులు, టీకాలు, పశుసంవర్ధక శాఖ స్కీమ్స్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎడిలు కె.రామారావు, కిషన్‌సింగ్, డాక్టర్లు అభిలాష్, శ్వేత, స్వప్న, శీల, సర్పంచ్ సిరికొండ కుమారి, సొసైటీ అధ్యక్షులు వెదురు గోపిరెడ్డి, ఎంపి టిసి నర్సింగ్ వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం ధర్నాతో కరెంటు బిల్ కౌంటర్‌కు హామీ

**ప్రజాశక్తి - తిరువూరు :** కరెంట్ బిల్లులను మూడు కిలో మీటర్ల దూరంలో ఉన్న లక్ష్మీపురంలో కాకుండా తిరువూరు పట్టణంలోనే కట్టించుకోవాలని సిపి ఎం ఆధ్వర్యంలో వినియోగదారులు లక్ష్మీపురం విద్యుత్ ఎడిఇ కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా చేశారు. తిరువూరు పట్టణంలో16 వేల మీటర్లు కలిగివున్న వినియోగదారులు లక్ష్మీపురం వచ్చి బిల్లులు కట్టాలన్నా, ఏదైనా ఫిర్యాదు చేయాలన్నా భారంగా ఉందని, ఆటోకు రావాలంటే రానుపోను రూ.50 ఛార్జీలు అవుతున్నాయని ఎఈ షఫిక్, అకౌంటెంట్ అధికారికి వినియోగదారులు మొరపెట్టుకున్నారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు. వారం రోజుల్లో తిరువూరు బిల్లులు కట్టించుకునేలా కౌంటర్ ఏర్పాటు చేస్తామని అధికారులు హామీయిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్కే. భద్రం, బి.వెంకటేశ్వరరావు, ఏ.రవి, కే.వి.రత్నం, ఎస్.వెంకటేశ్వర్లు, పి.శ్రీనివాసరావు, పి. రామ కృష్ణ, పి.లక్ష్మణరావు, ఎం.చింతయ్య, జె.శ్రీనివాసరావు, ఎం.ఇజ్రాయిల్, బి.రమేష్, ఎం.నరసింహారావు, కె.రాంబాబు వినియోగదారులు పాల్గొన్నారు.




## తిరువూరు కౌన్సిల్ సమావేశం

**ప్రజాశక్తి తిరువూరు :** ఎట్టకేలకు తిరువూరు నగర పంచాయతీ కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్పర్సన్ గతం కస్తూ రిబాయ్ అధ్యక్షతన జరిగింది. ఒప్పందం ప్రకారం చైర్పర్సన్ వైదొలిగి మోదుగ ప్రసాద్‌కి చైర్మన్ ఇవ్వాలని కొంతమంది కౌన్సిలర్లు రెండుసార్లు కౌన్సిల్ సమావేశానికి హాజరు కాకపోవటంతో కోరం లేక జరగలేదు. కానీ శుక్రవారం జరిగిన సమావే శానికి అధికార పార్టీకి చెందిన 17 మంది కౌన్సిలర్లకు గాను(రెండు సమావేశాలకు రానివారితో కలిపి) 13 మంది, ప్రతిపక్ష టిడిపికి చెందిన ముగ్గురు సభ్యులు హాజరు కావటంతో సమావేశం ఏ ఆటంకం లేకండా కొనసాగింది. దీనితో గత రెండు సమావేశాల్లోని ఎజెండాల్లోని అంశాలతో సహ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. పారిశుధ్య కార్మికుల నియామకం విషయంలో అధికార, ప్రతిపక్ష సభ్యులువాదోపవాదలు జరిగాయి.

## 'చారుగుండ్ల కొండపై చర్యలు తీసుకోవాలి'

**ప్రజాశక్తి - జగ్గయ్యపేట:** దళిత యువకుడు కరిసే మధును కులం పేరుతో దూషించిన చారుగుండ్ల కొండను అరెస్టు చేసి, శిక్షించాలని కుల వివక్ష పోరాట సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి జి. నటరాజు డిమాండ్ చేశారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కుల వివక్ష పోరాట సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం చారుగుండ్ల కొండాను అరెస్టు చేయాలని కోరుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం నటరాజు మాట్లాడుతూ విద్యావంతుడైన కరిసే మధు ఫిష్ ఆంధ్ర వ్యాపారం చేసుకుంటుండగా పట్టణానికి చెందిన అగ్ర కులస్తుడు చారుగుండ్ల కొండ వ్యాపారం చేసుకోకుండా మధు షాపు చుట్టూ ఫెన్సింగ్ చేసి షాపును తీసేయాలని బెదిరించి షాపులో పనిచేస్తున్న నాగరాజును కులం పేరుతో దూషించి దాడి చేయడం దారుణమన్నారు. కులం పేరుతో దూషించిన కొండను వెంటనే అరెస్టు చేసి, మదుకు రక్షణ కల్పించాలని, మధు వ్యాపారం చేయకుండా 15 రోజులు పాటు అడ్డుపడినందున ఎస్సీ, ఎస్టీ చట్ట ప్రకారం నష్టపోయిన మధుకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కుల వివక్ష పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లాలో అన్ని దళిత సంఘాలను కలుపుకొని జిల్లా వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధితుడు కరిసే మధు, కెవిపిఎస్ మండల కార్యదర్శి పెద్దపొంగు లక్ష్మీనారాయణ, కెవిపిఎస్ మండల అధ్యక్షులు ఆదిమళ్ళ అబ్రహం, కెవిపిఎస్ మండల ఉపాధ్యక్షులు టి తిమోతి, జగ్గయ్యపేట డప్పు కళాకారుల సంఘం సహాయ కార్యదర్శి కూచిపూడి చిట్టిబాబు, వి ఫ్రాన్సిస్ పాల్గొన్నారు.



## టైలరింగ్ శిక్షణ పూర్తయిన వారికి సర్టిఫికెట్లు పంపిణీ

**ప్రజాశక్తి - నందిగామ :** మునగచర్ల గ్రామం 65వ జాతీయ రహదారి పక్కన పి.యస్.సి బోస్ మెమోరియల్ ట్రస్ట్‌లో ఉచిత టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి కెడిసిసి బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్, పి.యస్.సి బోస్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ పర్వతనేని సుధీర్ చేతుల మీదుగా సర్టిఫికెట్స్ అందజేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కొమ్మినేని రవిశంకర్ మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామీణ మహిళలకు ఉచితంగా శిక్షణ ఇవ్వడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో పి.యస్.సి బోస్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ పర్వతనేని సుధీర్, అతిథి గోపి, ఎంఎ ప్రసాద్ బెల్లంకొండ, సల్మా మేనేజర్ సుభాని, ట్రస్ట్ స్టాఫ్, శిక్షణ పొందిన వారు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే స్వీపింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : సిఐటియు

**ప్రజాశక్తి - వన్‌టౌన్:** విజయవాడ రైల్వే స్టేషన్‌లో స్వీపింగ్ పనులు చేస్తున్న కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలని రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఈవీ నారాయణ అధికారులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం డిఆర్ఎం ఆఫీస్ వద్ద స్వీపింగ్ కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ప్రస్తుతం పనులు చేస్తున్న కార్మికులందరికీ పనులు కొనసాగించాలని ఇప్పుడు నడుస్తున్న జీవో ప్రకారం జీతం వేతనాన్ని ఇవ్వాలని కాంట్రాక్టర్ వేధింపులు ఆపాలని కార్మిక చట్టాల్ని అమలు చేయాలని కోరుతూ డిఆర్ఎంకి మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నరసింహులు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏవి వెంకటేశ్వరరావు, రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఈవీ నారాయణ, సిఐటియు పశ్చిమ నగర అధ్యక్షులు జి వెంకట్రావు. కార్పొరేటర్, సిఐటియు పశ్చిమ నగర ఉపాధ్యక్షులు బి సత్యబాబు తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ విప్ ఉదయభానును కలిసిన హేమలత దేవి

**ప్రజాశక్తి - జగ్గయ్యపేట:** పట్టణంలోని ప్రభుత్వ విప్ ఉదయభాను స్వగృహంలో శుక్రవారం మండలం లోని వేదాద్రి గ్రామం లో గల శ్రీ యోగా నంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవ స్థానం నూతన ఈవోగా ఎస్ హేమలత దేవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభానును మర్యాదపూర్వకంగా కలిశారు.

# దుర్గమ్మకు ఆషాడం సారె సమర్పణ



**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** పశ్చిమ నియోజకవర్గంలోని 51వ డివిజన్‌లోని పోతిన వారి వీధి అడ్డరోడ్డులో స్థానికులు ఆషాడ మాసం సందర్భంగా కనకదుర్గ అమ్మవారికి సారె కార్యక్రమం తీసుకు వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు, 51వ డివిజన్ కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్, 53వ డివిజన్ కార్పొరేటర్ మహాదేవ్ అప్పాజీ, 55వ డివిజన్ కార్పొరేటర్ శిరంసెట్టి పూర్ణచంద్రరావు ముఖ్య అతిథులుగా విచ్చేసి పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శ్రీ కనకదుర్గమ్మకు సారెను తీసుకొని మహిళలతో భక్తి శ్రద్ధలతో పాదయాత్రగా బయలుదేరి అమ్మవారికి సారెను సమర్పించారు. ఈ కార్యక్రమంలో పక్కుర్తి రామకృష్ణ, దల్లి శ్రీను, స్థానిక మహిళలు, వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

## స్వాతంత్రోద్యమంలో పాల్గొన్న రమణమ్మకు సత్కారం



**ప్రజాశక్తి - వీరులపాడు:** మండలంలోని జుజ్జూరు గ్రామం లో స్వాతంత్ర సమర యోధు రాలు వంకాయల పాటి రమణమ్మను శాలు వాతో సత్కరించిన ఇండియన్ బ్యాంక్ మేనేజర్ రత్న కిషోర్ సామాజిక కార్యకర్త సీనియర్ జర్నలిస్ట్ లాల్ మొహమ్మద్ గౌస్ శుక్రవారం వారి స్వగ్రామంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భారతదేశ స్వతంత్ర ఉద్యమం కాలంలో పనిచేసిన మహానీయులు స్వాతంత్ర సమరయోధులు ఈ దేశానికి వారు చేసిన సేవలను కొనియాడుతూ వారికి కావలసిన ప్రభుత్వ నుండి సహాయ సహకారాలు అందించడానికి ఇండియన్ బ్యాంక్ ద్వారా సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు వంకాయలపాటి రమణమ్మ భర్త అమరజీవి వంకాయలపాటి ప్రకాశరావుకు స్వాతంత్ర ఉద్యమం కాలంలో వారి సేవలు పోరాట పటిమ ఈ సందర్భంగా గుర్తు చేసుకొని వారికి నివాళులర్పించారు.

## నాడు-నేడు పనులు పూర్తి

**ప్రజాశక్తి - గంపలగూడెం:** మండలంలోని సత్యాలపాడులో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాడు - నేడు పనులు దాదాపు పూర్తయినట్లు ఆ పాఠశాల ప్రధానో పాధ్యా యులు ఎం. శేషం రాజు తెలిపారు. పాఠశాలకు మొత్తం 69 లక్షలు మంజూరు కాగా, ఇప్పటికే 23 లక్షల 46వేలు ఖర్చు చేసినట్లు తెలిపారు. 10 రకాల పనుల్లో భాగంగా టైల్స్, వైరింగ్, ఫ్యాన్లు, గ్రీన్ బోర్డులు, బల్లలు తదితరాలను ప్రభుత్వమే నేరుగా చూసుకుంటుందని తెలిపారు. పనులకు గాను మరికొంత సొమ్ము రావాల్సి ఉందని, వచ్చిన వెంటనే పూర్తి స్థాయిలో పనులు శేషం రాజు నిర్వహిస్తా మన్నారు. ముందుగాఆయన విద్యార్థుల మధ్యాహ్న భోజన వివరాలను తెలియజేశారు.



## సిఎం జగన్‌కు ప్రజల సంక్షేమంకన్నా ప్రచారంపైనే యావ

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** సిఎం జగన్‌కు ప్రజల సంక్షేమం కన్నా ప్రచారం పైనే యావ ఎక్కువని తెలుగుదేశం మైనార్టీ నాయకులు ఎంఎస్.బేగ్ విమర్శించారు. శుక్రవారం స్థానిక 43వ డివిజన్ తెలుగుదేశం అధ్యక్షులు దూది బ్రహ్మయ్య, క్లస్టర్ ఇంచార్జ్ సయ్యద్ కరీముల్లా ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ఎంఎస్.బేగ్ మాట్లాడుతు జగన్ పాలనలో సంక్షేమ పథకాలు అందక పేదలు చాలా అవస్థలు పడుతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసే సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రతి ఇంటికి వెళ్ళి కరపత్రాలను అందచేసి అమలు చేసే పథకాల గురించి వివరించారు. డివిజన్ అధ్యక్షులు దూది బ్రహ్మయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే వెలంపల్లికి డివిజన్‌లో ఉన్న మురుగు నీటి, సైడ్ కాలువ నిర్మాణంపై శ్రద్దలేదని, ఉత్తర కుమార ప్రగల్బాలు మాని నియోజకవర్గంలో ఉన్న సమస్యలపై ముందు దృష్టి పెట్టాలని విమర్శ చేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు సారిపల్లి రాధాకృష్ణ,43 డివిజన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాలో తప్పులు దొర్లితే చర్యలు : కలెక్టర్

**ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) :** ఈనెల 21వ తేదీ నుండి ఓటర్ల పరిశీలన కార్యక్రమాన్ని పక్కాగా చేపట్టి స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీకి సంసిద్ధం కావాలని, జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి రాజాబాబు బిఎల్ఓ లను ఆదేశించారు. శుక్రవారం నగరంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమంలో భాగంగా మచిలీపట్నం శాసనసభ నియోజకవర్గం బూత్ స్థాయి అధికారులుగా నియమితులైన వార్డు సచివాలయ సిబ్బందికి ఓటర్ల జాబితా తయారీపై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా ముఖ్యమని ఓటు హక్కు ఎంతో కీలకమని ఇందుకోసం ఓటు నమోదు కార్యక్రమం పక్కాగా చేపట్టాలన్నారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈనెల 21వ తేదీ నుండి వచ్చే ఆగస్టు నెల 21వ తేదీ వరకు ఇంటింటికి తిరిగి ఓటరు పరిశీలన కార్యక్రమం పక్కాగా చేపట్టాలన్నారు. ఉద్దేశపూర్వకంగా ఏ ఒక్క ఓటర్ని ఓటర్ల జాబితా నుండి తొలగించరాదన్నారు. ఎవరైనా చెడ్డ ఉద్దేశంతో ఎలాంటి ఆధారాలు లేకుండా ఓటర్ల జాబితా నుండి ఓటర్లను తొలగిస్తే పరిశీలన జరిపాక వాస్తవమని తేలితే బాధ్యులైన వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో మచిలీపట్నం ఆర్డీఓ ఐ కిషోర్, మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, తహసీల్దార్ శ్రీ విద్య వార్డు సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ పి.రాజాబాబు

## గ్రామ సచివాలయం ప్రారంభం

**ప్రజాశక్తి-పెదపారుపూడి :** పామర్రు నియోజకవర్గ కేంద్రంలో గుడివాడ రోడ్డు లోని పామర్రు ఒకటవ సచివాలయాన్ని కష్ణాజిల్లా ఇన్చార్జ్ మంత్రి, ఆర్కే రోజా, పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ పి. రాజబాబు, పెదపారుపూడి ఎంపీపీ గోగం సురేష్, వైసిపి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు గోళ్ళ సోమేశ్వరరావు, ఎంపీటీసీ వేమూరి మోహన్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చీకుర్తి వరప్రసాద్, నియోజకవర్గస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**ప్రజాశక్తి-అవనిగడ్డ :** అమరావతి రాజధానిలో పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించినందుకుగాను కష్ణాజిల్లా ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి శుక్రవారం వైసీపీ పార్టీ పాలాభిషేకం చేశారు. ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గుర్రం బసవయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బసవయ్య మాట్లాడుతూ పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా అడ్డుకునేందుకు చంద్రబాబు ఆ పార్టీ నాయకులు శతవిధాల ప్రయత్నం చేశారన్నారు. ఇన్ని అడ్డంకులు వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమరావతి రాజధానిలో భూములు కేటాయించడం ద్వారా మరోసారి పేదల పక్షపాతిగా నిరూపించుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతీ దేవి, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, అవనిగడ్డ దక్షిణచిరువాలంక పులిగడ్డ సర్పంచులు గో రుముచ్చు ఉమా, సనక సుబ్రహ్మణ్యం, దాసరి విజయ్ కుమార్, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

## రహదారి మార్జిన్లు ఆక్రమిస్తే చర్యలు : ఎస్ఐ

**ప్రజాశక్తి చల్లపల్లి :** జాతీయ రహదారి మార్జిన్లు ఆక్రమిస్తే చర్యలు తప్పవని మోపిదేవి ఎస్ఐ పద్మ అక్రమణదారులను హెచ్చరించారు. మోపిదేవి పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ రహదారి 216 వెంట వెలసిన నూతన ఆక్రమణలపై ఎస్ఐ శుక్రవారం చర్యలు చేపట్టారు. ఆక్రమణలు ప్రమాదాలకు కారణం అవుతున్న నేపథ్యంలో వీటిపై దష్టి సారించినట్లు తెలిపారు. ఓవర్ లోడుతో వెళుతున్న ఆటోలు ఆపి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. పరిమితికి మించి ప్రయాణికులతో ప్రయాణిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# జీవన్ కుమార్ మృతిపై విచారణకు వినతి

**ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ :** ఈ ఏడాది మే 10 తేదీన పెదపులిపాక లో అనుమానస్పద రీతిలో మతి చెందిన వల్లూరి పాలెం దళిత వాడకి చెందిన జమ్మలమూడి జీవన్ కుమార్ మృతి పై లోతైన సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా నాయకులు శుక్రవారం జిల్లా ఎస్పీ పి.జాషువా ను కలసి వినతి పత్రం అందజేశారు.జీవన్ కుమార్ మతిపై ఉన్న అనుమానాలు మత దేహం పడి ఉన్న తీరు ఇలా పలు అంశాల పై సరైన దర్యాప్తు ,పోస్టుమార్టం జరగలేదని మతుని మరణం పై అతని తల్లిదండ్రుల కి అనుమానం వ్యక్తం చేశారని అన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఉమ్మడి కృష్ణాజిల్లా ఎంఎస్పి నాయకులు పేటేటి ప్రభాకర్ , ఎంఎస్పి కృష్ణా జిల్లా అధ్యక్షులు కొల్లూరి బసవ, జిల్లా కో కన్వీనర్ సిద్దెల జయరాజు , అవనిగడ్డ నియోజక వర్గ అధ్యక్షులు కొక్కిలిగడ్డ నవీన్ ,మండల నాయకులు కొడాలి ఏలీయా లు ఉన్నారు.



ఎస్పికి వినతిపత్రం అందిస్తున్న దృశ్యం



## సిబి కెనాల్‌కు గండి వరిపొలాలు మునక

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** మండలంలోని చిన్నగొన్నూరు సమీపంలో సిబి కెనాల్ సీతదేవి చానల్ వద్ద కోతకు గురై గండి పడి సుమారు 150ఎకరాలు ఎద వేసిన వరి పొలాలు మునకకు గురయ్యాయి. శుక్రవారం ఉదయం గుడివాడ నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి రావి వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు సి బి కెనాల్ ను, మనకకు గురైన పొలాలను పరిశీలించారు. సబంధిత అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ శాయన పుష్పావతి, పురిటి పాడు సర్పంచ్ కాగిత అమర్ నరేంద్రబాబు,, శాయన ప్రసాద్ చంద్రాల చిట్టిబాబు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శాకంబరీ ఉత్సవం

**ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ (గన్నవరం) :** అషాడమాసం సందర్భంగా కష్ణాజిల్లా బాపులపాడు మండలం వీరవల్లీ గ్రామంలో శ్రీ తిరుపతమ్మ గోపయ్య స్వామివార్ల దేవస్థానంలో శాకంబరీ ఉత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహిస్తున్నారు. అలయ ప్రాంగణమంతా కూరగాయలు, అకుకూరలతో అందంగా ముస్తాబు చేయటంతో పాటు తిరుపతమ్మ గోపయ్య స్వామివార్లు , అంకమ్మ తల్లిని విశేషంగా శాకంబరిదేవిగా అలంకరించారు. గ్రామ మహిళలంతా సామూహికంగా మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపు బయలుదేరి దేవస్థానం చేరుకుని తిరుపతమ్మ అమ్మవారికి పవిత్రమైన సారె , పొంగళు శాస్త్రోకంగాను సమర్పించారు. సంప్రదాయ పద్ధతిలో పట్టువస్త్రాలు ధరించి అమ్మవారిని దర్శించుకున్నారు అనంతరం లలితా సహస్ర నామ సోత్ర పారాయణం చేశారు.. ముందుగా వేణుగాపాల స్వామి దేవస్థానంలో సారె ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడ నుంచి ఊరేగింపు మహిళలు తిరుపతమ్మ గుడికి చేరుకున్నారు. ప్రతి యేట అషాడమాసంతో అమ్మవారికి సారె సమర్పించటం అనవాయితీగా వస్తోందని దేవస్థాన ధర్మకర్త నందమూరి కష్ణప్రసాద్ తెలిపారు..

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు

**ప్రజాశక్తి-అవనిగడ్డ :** రాష్ట్ర జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధ సంస్థ పిలుపు మేరకు ఆదివారం అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబుకు బిల్డింగ్ వర్కర్స్ సమస్య లు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వనున్నట్లు ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ముత్యాల రామకష్ణ తెలిపారు. శుక్రవారం అవనిగడ్డలోని ప్రెస్ క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సంక్షేమ బోర్డు కొనసాగించాలని, అపరిష్కతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ నలుమూలల నుండి బిల్డింగ్ వర్కర్స్ హాజరు కావలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మోపిదేవి మండల సిఐటియు కార్యదర్శి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి చిరివెళ్ల రాజశేఖర్. మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు అన్నపరెడ్డి నాగేశ్వరరావు. యా సం శ్రీనివాసరావు కోశాధికారి పెనుమూడి చంద్రశేఖర్ పాల్గొన్నారు



పుష్పగుచ్ఛం అందిస్తున్న కెవిపిఎస్ నాయకులు

## నూతన విసిని కలిసిన కెవిపిఎస్ నాయకులు

**ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ :** కృష్ణా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ నియమితులైన ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ జి. జ్ఞానమణి ని శుక్రవారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నాయకులు కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రాజేష్ , ఉపాధ్యక్షులు కొడాలి శర్మ, జిల్లా కమిటీ సభ్యులు బుర్రె రాజు, మచిలీపట్నం నగర కార్యదర్శి పేటేటి రాజు, అధ్యక్షులు మిరియాల ఆనంద్ బెనర్జీ, కమిటీ సభ్యులు బాబురావు సీఐటియు జిల్లా నాయకులు బి సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు.

## వెన్నుతలలో చెరువుల అభివృద్ధికి చర్యలు : సర్పంచ్

**ప్రజాశక్తి-గన్నవరం(ఉంగుటూరు) :** ఉంగుటూరు మండలం వెన్నుతల పంచాయితీలో సిపిఎం సర్పంచ్ తెల్లాకుల వెంకట రామ్మోహన్ రావు చెరువుల అభివద్ధికి శ్రీకారం చుట్టారు. దుర్గమ్మ చెరువు గట్టును బలోపేతం చేశారు. చెరువులోని మట్టిని ప్రొక్లైన్ తో తీసి గట్టుమీద పోయించారు. అదేవిధంగా గ్రామంలోని మంచినీటి చెరువు చుట్టూ పెరిగిన ముళ్ళపదలను తొలగించి చెరువును శుభ్రం చేయించారు. మరో చెరువును బాగు చేయించారు. రోడ్లు ఇరువైపులా పెరిగిన ముళ్ళపదలను తొలగించడంతోపాటు పిచ్చి మొక్కలు లేకుండా మందు పిచికారి చేయించారు. గ్రామంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా సమస్యల పరిష్కారానికి కషి చేస్తున్నట్లు రామ్మోహన్రావు తెలిపారు. గ్రామంలో ఏ చిన్న సమస్య వచ్చినా తన దష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని చెప్పారు.



చెరువు పనులు చేస్తున్న దృశ్యం



# మిగులు భూములను దళితులకు పంపిణీ చేయాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ రఘు

**ప్రజాశక్తి-గుడివాడ :** ప్రభుత్వం గతంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోట్టుకుని మిగులు భూములను దళితులకు పంపిణీ చేయాలని సిపియం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.రఘు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవనంలోని ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత క్యాబినెట్ సమావేశంలో 8వ విడత భూ పంపిణీ కార్యక్రమంలో దళితులకు 80,000 వేల ఎకరాలను పంపిణీ చేస్తామని హామీ ఇచ్చి నేటి వరకు అది అములు చేయాలేదన్నారు. బడా బాబులు చేతులో వేల ఏకారాల అసైన్డ్ భూములు ఉన్నప్పటికి ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కొంతమంది నకిలీ పట్టాలు సృష్టించి దళితులకు అందకుండ కోర్టులో కేసులు వేసి పెత్తనం చేలయిస్తున్నాన్నారు. 19/71 చట్టం ప్రకారం భూ పంపిణీ చేయాలన్నారు. సొసైటీ భూములను ఎవరికి వారికే అప్పగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందన్నారు. దళితుల కోసం ఎన్నో పోరాటలు చేసిన నిజమైన లబ్ధిదారలుకు న్యాయం జరగడంలేదన్నారు. అక్రమంగా భూములను దోచుకున్న బడా బాబుల నుండి వాటిని స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. కుదరవల్లి, పోలుకొండ, ఇల్లప్రు, మోపిదేవి, తదితర ప్రాంతాలలో భూములను పెత్తనదారులే అనుభవిస్తునరన్నారు. అసైన్డ్ భూమి పట్ల ప్రభుత్వం స్పష్టమైన వైఖరిని తెలపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రచారంలో మాత్రం పేదవర్గలకు భూమిని పంపిణి చేస్తామాని అర్భాటాలు చేయడం తప్ప కార్యరూపం దాల్చలేదన్నారు. ప్రభుత్వం ఇదే ధోరణి అవలంబిస్తే భూ పోరాటాలను మరింత ఉదతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపియం డివిజన్ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ స్ఫూర్తి ఆర్‌కె : నేతల నివాళి

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. ఈ కార్యక్రమంల ప్రముఖ న్యాయవాదులు సుధాకర్, రమేష్, రాజారత్నం, సిపిఎం, ప్రజా సంఘాల నేతలు కె.శ్రీదేవి, బోయి సత్యబాబు, కాజా సరోజ, కె.దుర్గారావు, టి.ప్రవీణ్, సునంద, వై.సుబ్బారావు, ఎం.బాబురావు, పి.కష్ణమూర్తి. ఇ.వి.నారాయణ, టి.ప్రభుదాసు, ఎంఎన్. పాత్రుడు, పి.కష్ణ, నాగేశ్వరరావు, మల్లంపల్లి శివ, ఏం.బాలాజీ, ఎం.పరశురామయ్య, మురహరి, బిడిఆర్ రెడ్డి, మల్లంపల్లి సాంబశివరావు, సిహెచ్ సాంబశివరావు, సిహెచ్.వి.రెడ్డయ్య, జి.వి.రంగారెడ్డి పాల్గొన్నారు.

## గుర్రపు డెక్క తొలగింపులో నిర్లక్ష్యం

విషయం ప్రజాప్రతినిధులకు తెలియడం లేదని, జూలైలో పసుపు మార్కెట్ ప్రారంభించడం వల్ల రైతులు నష్టపోయారని ప్రజా ప్రతినిధులు తెలుపగా, అధికారులు తప్పనిసరిగా ప్రోటోకాల్ పాటించాలని మంత్రి ఆదేశించారు. పసుపు మార్కెట్ మేలోనే ప్రారంభించాలన్నారు. పెదపారుపూడి, యలమర్రు ప్రాంతాల్లో కొంతమంది రైతులు ఆఫ్‌లైన్లో విక్రయించిన ధాన్యానికి ఇంతవరకు డబ్బులు రాలేదని ప్రజా ప్రతినిధులు తెలుపగా, సంబంధిత అధికారులు పరిశీలించాలని మంత్రి సూచించారు. గత ఏడాది జిల్లాలో 6.20 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. గత అనుభవాలు దష్టిలో ఉంచుకొని ఈ ఏడాది 7 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యాన్ని నిర్దేశించేలా ప్రతిపాదనలు పంపాలని మంత్రి సూచించారు. మచిలీపట్నం ఎంఎల్‌ఎ పేర్ని వెంకట్రామయ్య (నాని) మాట్లాడుతూ గత రబీలో భారీ వర్షాలకు మినుము దెబ్బతిని రైతులు నష్టపోయారన్నారు. పంట నష్టం నమోదు చేయకపోవడంతో పరిహారం అందలేదన్నారు. ఈసమావేశంలో నియోజకవర్గంలోని జడ్‌పిటిసిలు, ఎంపిపిలు, డిఆర్‌ఒ ఎం.వెంకటేశ్వర్లు, జడ్‌పి సిఇఒ జ్యోతిబసు, ఆర్‌డిఒలు పద్మావతి, విజయ్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నిర్మాణ రంగ పురోగతికి ప్రభుత్వం చేయూత

అన్నారు. విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ అందుబాటు ధరలలో అన్ని వర్గాల వారికి ఉపకరించేలా భవన నిర్మాణాలు సాగాలన్నారు. వైసిపి విజయవాడ తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి దేవినేని అవినాష్ మాట్లాడుతూ ఎస్‌బిఐ వంటి రుణ మంజూరు సంస్థలను కూడా ఈ ప్రదర్శనలో భాగస్వాములను చేయటం ముదావహమన్నారు. నెరెడ్కో రాష్ట్ర సెక్రటరీ జనరల్ మామిడి సీతారామయ్య, క్రెడాయ్ రాష్ట్ర అధ్యక్షుడు వైవి రమణరావు తదితరులు మాట్లాడుతూ కరోనా తదుపరి ఇక్కట్లలో ఉన్న భవన నిర్మాణ రంగానికి ప్రభుత్వపరమైన చేయూత అవసరమన్నారు. నెరెడ్కో సెంట్రల్ జోన్ అధ్యక్షుడు ముక్తేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం వివిధ రియల్ ఎస్టేట్ సంస్థలలో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపటం అభినందనీయ మన్నారు. నేరెడ్కో రాష్ట్ర కార్యదర్శి పరుచూరి కిరణ్ మాట్లాడుతూ ప్రాపర్టీ షోలో దాదాపు 55 సంస్థలు తమ ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నాయని, కొనుగోలు దారులకు ప్రత్యేక రాయితీలు కూడా అందిస్తున్నాయని వివరించారు. ఈకార్యక్రమం లో భాగంగా నారెడ్కో ప్రతినిధులు సందీప్ మండవ, వాసిరెడ్డి వంశీ, సుధీర్, నాదెళ్ల విజయకుమార్, పొట్టి రామకష్ణ, అమర్ నాథ్ పాల్గొన్నారు.

## సిఎంకు అర్చకుల కృతజ్ఞతలు

ప్రజాశక్తి – అమరావతి బ్యూరో : ఉనికే ప్రశ్నార్థకంగా మారిన అర్చక వ్యవస్థకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయాలు ఊపిరి పోశాయని దేవాదాయశాఖ సలహాదారులు జ్వాలాపురం శ్రీకాంత్ పేర్కొన్నారు. రాష్ట్ర దేవాదాయ పాలనా సంస్థ కార్యాలయంలో ప్రధాన ఆలయాల అర్చకులతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో సిఎంకు అర్చకులు కృతజ్ఞతలు తెలిపాకు.

---

**IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE COURT, AVANIGADDA**
**I.A. NO. 395/2022 IN AS 16/ 2017**

Between
Lebaka Koteswara Rao
..... Petitioner/ Appellent
Vs
Mandali Naga Basaveswari and 4 others
.... Respondents / Respondent

**To,**
**R3 :** Bondada Kesava Rao, S/o Narayana, Hindu, aged about 45 years, Properties R/o Talagadadeevi Village, Nagayalanka Mandal.

పై నెంబరు పిటీషన్‌లో పైన తెలిపిన మూడవ రెస్పాండెంట్ హాజరు నిమిత్తం ది. 17-7-2023వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున పైన తెలిపిన 3వ రెస్పాండెంట్ వాయిదా రోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట స్వయంగా గానీ, అడ్వకేటు గారి ద్వారా గానీ హాజరయి వారికి గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల మీ పరోక్షంగా పై దావాను తీర్మానం చేయబడునని యిందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదాతేది: 17-7-2023
అవనిగడ్డ
ది.14-7-2023 **ఇట్లు**
**సనకా రఘురామప్రసాద్, బి.కాం., .బిఎల్.,**
**న్యాయవాది, అవనిగడ్డ.**
**సెల్ : 9949988835**

---

**IN THE COURT OF THE 2nd ADDL. DISTRICT JUDGE AT VIJAYAWADA**
**E.P.No.71/2019 in O.S.No. 21/2013**

Between:
Sirigudi Dharma Rao .......DHR
**AND**
Chukkapalli Venkateswara Rao .....JDR

To,
ChukkaPalli Venkateswara Rao, S/o Eswararao, R/o. D.No. 32-26-126/7/2, J.M.D. Bhavan, SF-1, Back Side of Mitra Hero Honda, Chuttugunta, Vijayawada.

పై నెంబరు EPలో JDR కు Order 21 Rule 22CPC నోటీసు నిమిత్తము ది.28-8-2023నకు వాయిదా వేసియున్నారు. కావున సదరు JDR పై కోర్టువారి ఎదుట పై తేదిన ఉ.10.30 ని.లకు స్వయముగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానింపబడును.

**// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం //**

**కునుకు రాజశేఖర్,** అడ్వకేట్
గాంధీనగర్, విజయవాడ-3

---

ప్రకటన

**IN THE COURT OF PRL SENIOR CIVIL JUDGE, GUDIVADA**
**H.M.O.P. NO. 31/2023**

Between
పసుపులేటి వెంకటేశ్వరమ్మ ...... పిటీషనర్
మరియు
పసుపులేటి సురేష్ ... రెస్పాండెంట్

**రెస్పాండెంట్ :** పసుపులేటి సురేష్, తండ్రి : శ్రీనివాసరావు, ఆర్/ఓ, ప్లాట్‌నెం. 363, గవర్నమెంట్ స్కూల్ దగ్గర, ఓల్డ్ రాజీవ్ నగర్, పాయకాపురం, విజయవాడ అర్బన్, ఎన్‌టిఆర్ జిల్లా.

పై నెంబరు H.M.O.P. No. 31/2023లో మీరు రెస్పాండెంట్ అయి వున్నారు. ఎన్ని పర్యాయములు మీకు నోటీసులు పంపించినను మీరు నోటీసులు తీసుకొనకుండా కాలయాపన చేసియున్నారు. పై కేసులో మీ హాజరు నిమిత్తం ది. 16-8-2023న వాయిదా వేసియున్నారు. కావున మీరు వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, అడ్వకేటు గారి ద్వారా గానీ హాజరయి ఆక్షేపణలు తెలియపరచు కొనగలరు. లేనియెడల మీ పరోక్షమున కేసు విచారణ జరిపి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియ జేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది: 16-8-2023
గుడివాడ
ది.14-7-2023 **ఇట్లు**
**ఎన్.ప్రభాకరరావు, బి.కాం., బి.ఎల్.,**
**కె.రజనీ, బి.ఎ., బి.ఎల్.,**
**అడ్వకేట్స్,**
**డోర్ నెం. 8/276-1, శ్రీరామపురం,**
**గుడివాడ. ఫోన్ : 94418 19999**

---

ప్రకటన

**మహారాజశ్రీ 3వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, విజయవాడ**
**ఐ.ఏ.నెం.577/2019**
**ఇన్**
**ఐ.ఏ.578/2019**
**ఇన్**
**ఒ.యస్.నెం.24/2019**

బిట్వీన్:
డా.ఎ.సూర్యనారాయణ రావు ...పిటీషనర్/ప్లెయింటిఫ్
మరియు
1) దొండ రమేష్
2 )ఎల్.స్వామినాధన్ ...రెస్పాండెంట్స్/డిఫెండెంట్స్
టు
**రెస్పాండెంటు నెం.2:** ఎల్.స్వామినాధన్,
తండ్రి.శివానంద శాస్త్రి, డోర్ నెం.28-7-6,
షేక్ మెహిద్దీన్ వీధి, అరండల్‌పేట, విజయవాడ-2.

పై నెంబరు పిటీషనరు/ప్లెయింటిఫ్ దాఖలు చేసిన సివిల్ దావాలో(ఒ.యస్) పిటిషనులో రెండవ రెస్పాండెంటు/డిఫెండెంటు అయిన మీకు కోర్టు వారు ఎన్ని పార్యయములు నోటీసులు పంపినను, తీసుకొనక, కాలయాపన చేయుచున్నందున కోర్టువారు మీకు నోటీసులు పేపరు ప్రకటన ద్వారా ఇవ్వమని ఉత్తర్వులు యిచ్చుచూ, మీ హాజరు నిమిత్తం ది.26-07-2023కు వాయిదా వేసియున్నారు. కనుక మీరు పై తేదీన పైకోర్టులో ఉదయం 10-30గంటలకు పై న్యాయస్థానమునందు ప్రత్యక్షముగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని పైతెలిపిన కోర్టునందు హాజరై తమ ఆక్షేపణలను తెలుపుకోవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానింపబడునని 2వ రెస్పాండెంటు/2వ డిఫెండెంటు అయిన మీకు తెలియజేయటమైనది.

**(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)**

వాయిదా తేదీ:26-07-2023
విజయవాడ,
తేది:14-07-2023 ఇట్లు
**జి.వి.ఎన్.ఎన్.ఎస్.ఎన్.మూర్తి,**
**అడ్వకేట్,**
**రాణిగారితోట, కృష్ణలంక,**
**విజయవాడ-520013,**
**సెల్ నెం.9849196029**

---

**IN THE COURT OF THE 2nd ADDL. DISTRICT JUDGE AT VIJAYAWADA**
**E.P.No.72/2019 in O.S.No. 21/2013**

Between:
Sirigudi Dharma Rao .......DHR
**AND**
Chukkapalli Rajyalakhmi .....JDR

To,
ChukkaPalli Rajyalakhmi, W/o Venkateswara Rao, R/o. D.No. 32-26-126/7/2, J.M.D. Bhavan, SF-1, Back Side of Mitra Hero Honda, Chuttugunta, Vijayawada.

పై నెంబరు EPలో JDR కు Order 21 Rule 22CPC నోటీసు నిమిత్తము ది.28-8-2023నకు వాయిదా వేసియున్నారు. కావున సదరు JDR పై కోర్టువారి ఎదుట పై తేదిన ఉ.10.30 ని.లకు స్వయముగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానింపబడును.

**// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం //**

**కునుకు రాజశేఖర్,** అడ్వకేట్
గాంధీనగర్, విజయవాడ-3

---

**IN THE COURT OF THE PRINCIPAL SUBORDINATE JUDGE COURT AT VIJAYAWADA**
**S.O.P.NO. 17 OF 2023**

**Between:**
1. Pendyala Aditya Srinivas
S/o.late Pendyala Veera Nageswara Sastry,
Aged about 24 years, Occ: Student ,
2. Pendyala Kameswari Sree Lalitha,
D/o.late Pendyala Veera Nageswara Sastry,
Aged about 23 years, Student
The Petitioner Nos.1 & 2 are
R/o .Flat No C2 3 rd floor VVRTowers
OPp Teachers Colony Varalakshmi Puram
Ashok nagar Vijayawada 520007,
Krishna District
**...Petitioners**

**And**

Stock Holding Corporation India Limited
2 nd Floor Vasanth Plaza,
Near Benz Circle MG Road
Vijayawada 520010
**..Respondents**

**TO**
Stock Holding Corporation India Limited
2 nd Floor Vasanth Plaza,
Near Benz Circle MG Road
Vijayawada 520010

Please take Notice that the Petitioners have filed above SOP No 17 of 2023 to issue Succession certificate infavour of the petitioners as successors of deceased late Pendyala Veera Nageswara Sastry being the son and daughter for claiming the shares stand in the name of their father late Pendyala Veera Nageswara Sastry

The said SOP is posted to 24-07-2023 for your appearance. Therefore, if all concerned have any objection on the above subject shall appear before the Hon'ble Court either in person or through duly authorized Pleader on 24-07-2023 at 10-30 a.m. to raise objection if any without fail as otherwise the case will be heard and decided on merits in accordance with law.

**"BY ORDER OF THE COURT"**

Date:15-07-2023

**M/s. CH SRINIVAS,**
**M SEETHA DEVI**
**Advocates**
**© 7842446155.**
**H.No. 23-75, SBI Colony, Netaji Nagar,**
**Gaddiannaram, Hyderabad-500 060.**
**Counsel for the Petitioners**

---

## గ్రామపంచాయతీ కార్యాలయం, గరికపర్రు

**తోట్లవల్లూరు మండలం, కృష్ణాజిల్లా.** **తేది : 14-7-2023**

### బహిరంగ వేలం ప్రకటన

కృష్ణా జిల్లా, తోట్లవల్లూరు మండలం, గరికపర్రు గ్రామ పంచాయతీ పరిధిలో గల వూర చెరువులో చేపలు పట్టుకుని అనుభవించు హక్కు లీజు 2023-24 సం॥ము నుండి 2025-26 సం॥ము వరకు (మూడు సంవత్సరాల కాలము) ది:20-07-2023వ తేది ఉదయం 11-00 గం.లకు గరికపర్రు గ్రామ పంచాయతీ కార్యాలయము వద్ద శ్రీ పంచాయతీల విస్తరణాధికారి (PR & RD), తోట్లవల్లూరు మరియు గరికపర్రు గ్రామ సర్పంచ్ వారి సమక్షములో పంచాయతీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలము నిర్వహించబడును. బహిరంగ వేలములో పాల్గొనదలచిన వారు ధరావత్తు రూ.25,000/-లు చెల్లించి పాటలో పాల్గొనవలెను. ధరావత్తు చెల్లించని వారిని వేలమునకు అనుమతించరు. వేలము షరతులు, ఇతర విషయములు పంచాయతీ కార్యాలయము పని చేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

**<u>పాటలో పాల్గొనుటకు షరతులు</u> :**

1. పంచాయితీకి గతములో ఏ విధమయిన బకాయిలు వున్ననూ పాటలో పాల్గొనుటకు అనర్హులు
2. పాట ముగిసిన దరిమిలా 24 గం॥లలో మొదటి సం॥రపు మొదటి కిస్తీ చెల్లించవలెను.
3. పాట ముగిసిన 3 రోజుల లోపల పాట మొత్తమును సరిపడు సాల్వెన్సీ ధ్రువ పత్రం తహసీల్దార్ వారి నుండి పొంది పంచాయతీకి సమర్పించవలెను.
4. పాట ముగిసిన 3 రోజల లోపల రూ.100/- స్టాంపు పేపరుపై పాట షరతులు అగ్రిమెంట్ వ్రాసి రిజిస్టర్ చేసి యివ్వవలెను. రిజిస్టర్ కాబడని అగ్రిమెంట్ అంగీకరించబడదు. 5. అగ్రిమెంట్ వ్రాయించు వ్యక్తి యొక్క చిరునామా ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుటకు సక్రమముగా ఉండవలయును.

**సం॥ బి.ఎస్.పూర్ణేశ్వరి, పంచాయతీ కార్యదర్శి,**
**గరికపర్రు గ్రామపంచాయతీ.**

---

**Before The I Addl. Motor Accidents Claims Tribunal: Nellore**
**M.V.O.P.No. 373 / 2022**

**1. Putturu Revathi**
and 4 others - Claimants
Vs
1. **Wickedride Adventure Services Private Limited,** Rep.by **R.Shashikiran**
and 2 others - Respondents

**Notice**

To,
**R1. Wickedride Adventure Services Private Limited,** Rep.by **R.Shashikiran,** 25, City Central Colony, Labbipeta, Vijayawada Urban, Krishna District.

పై నెంబరున క్లయిమెంట్స్ మీపై నష్టపరిహారము కోరుతూ పైన తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో 1వ రెస్పాండెంట్ అయిన మీకు నోటీసు నిమిత్తం **తే04-08-2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

**పమిడి ఝాన్సీ,** బి.కాం., ఎం.ఎల్.,
క్లయిమెంట్స్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

---

<u>నోటీసు</u>

**మహారాజశ్రీ 1వ అదనపు జిల్లా సెషన్సు జడ్జి ప॥గో॥జిల్లా ఏలూరు వారి కోర్టులో**
**<u>Crl. Appeal No.63/2021</u>**

*<u>బిట్వీన్:</u>*
శ్రీమతి చలమలశెట్టి సుజాత **...అప్పెలెంట్**
**అండ్**
శ్రీ చలమలశెట్టి శ్రీనివాస్ @ శ్రీనివాసరావు వగైరా
**...రెస్పాండెంట్లు**

పై నెంబరు అప్పీలులో రెస్పాండెంట్లు నెం.3 అయిన సమ్మెట రాజేశ్వరి, తండ్రి: లేటు చలమశెట్టి సాయిబాబు, డో.నెం. 15-129, సత్యనారాయణ పురం, కవిరాజు కళామందిరం ఎదురుగా, గుడివాడ, నెం.5 అయిన గుండా జ్యోతి, భర్త: రాంబాబు, తండ్రి: చలమశెట్టి సాయిబాబు, డో.నెం.15-129, సత్యనారాయణపురం, గుడివాడ, నెం.6 అయిన సమ్మెట సాయిబాబు, డో.నెం. 15-129, సత్యనారాయణపురం, గుడివాడ, కృష్ణా జిల్లా అను వారికి నోటీసులు అమలు కొరకు **ది.28-07-2023 వ తేదీకి వాయిదా అయి ఉన్నది. సదరు వాయిదా తేదీ ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి ఆక్షేపణలు తెలుపుకొనవలెను.** లేని ఎడల వారి పరోక్షమందు అప్పీలు సంగతులు తీర్మానించెదరు.

**బి.పి.చంద్రశేఖర్**
ఏలూరు, అప్వకేట్, ఏలూరు.
14-7-23. సెల్: 94409 76368

---

<u>నోటీసు</u>

**మహారాజశ్రీ 1వ అదనపు జిల్లా సెషన్సు జడ్జి ప॥గో॥జిల్లా ఏలూరు వారి కోర్టులో**
**<u>Crl. Appeal No.63/2021</u>**

*<u>బిట్వీన్:</u>*
శ్రీమతి చలమలశెట్టి సుజాత **...అప్పెలెంట్**
**అండ్**
శ్రీ చలమలశెట్టి శ్రీనివాస్ @ శ్రీనివాసరావు వగైరా
**...రెస్పాండెంట్లు**

పై నెంబరు అప్పీలులో రెస్పాండెంట్లు నెం.1 అయిన చలమలశెట్టి శ్రీనివాస్ @ శ్రీనివాసరావు, తండ్రి: లేటు సాయిబాబు, నెం.2 అయిన చలమలశెట్టి నాగమణి, భర్త: లేటు సాయిబాబు, R/o. డో.నెం. 21-10-44, శ్రీనగర్, 2వ సందు, ఎం.ఎల్.నారాయణ వీధి, విజయవాడ, నెం.7 అయిన కలిగినీడి రాధాకష్ణ, R/o. డో.నెం.1-1044, శ్రీనగర్, ముత్యాలంపాడు సత్యనారాయణపురం, విజయవాడ, కృష్ణా జిల్లా వారికి నోటీసులు అమలు కొరకు **ది.28-07-2023వ తేదీకి వాయిదా అయి ఉన్నది. సదరు వాయిదా తేదీ ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి ఆక్షేపణలు తెలుపుకొనవలెను.** లేని ఎడల వారి పరోక్షమందు అప్పీలు సంగతులు తీర్మానించెదరు.

**బి.పి.చంద్రశేఖర్**
ఏలూరు, అప్వకేట్, ఏలూరు.
14-7-23. సెల్: 94409 76368

---

ప్రకటన

**మహారాజశ్రీ ప్రిన్సిపల్ ఫ్యామిలీ జడ్జి వారి కోర్టు, విజయవాడ**
**ఓ.పి.నెం.408/2021**

బిట్వీన్:
పొలగాని అరుణ ....పిటీషనర్
మరియు
పొలగాని శివనాగరాజు ...రెస్పాండెంట్
టు
**రెస్పాండెంటు**
పొలగాని శివనాగరాజు, తండ్రి ప్రకాశరావు,
డోర్ నెం.57-8-22, గ్రౌండ్ ఫ్లోర్, బందరు రోడ్,
పటమట, విజయవాడ-520010, ఎన్.టి.ఆర్.జిల్లా.

నా క్లయింటు పైనెంబరు పిటీషనులో రెస్పాండెంటుకి న్యాయస్థానం ద్వారా నోటీసులు పంపిననూ, వారు సదరు నోటీసులు అందుకోకుండా బుద్ధిపూర్వకంగా న్యాయస్థానమునకు హాజరు కావటం లేదు. రెస్పాండెంటు హాజరు నిమిత్తం ది.19-07-2023వ తేదీన పై పిటీషను వాయిదా అయివున్నది. కావున రెస్పాండెంటు ది.19-07-2023న ఉదయం 10-30 గంటలకు పైన న్యాయస్థానమునందు ప్రత్యక్షముగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని పైతెలిపిన కోర్టునందు హాజరై తమ ఆక్షేపణలను తెలుపుకోవలెను. లేని యెడల పిటీషను పరోక్షముగా తీర్మానించబడును.

**(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)**

వాయిదా తేదీ:19-07-2023
విజయవాడ, ఇట్లు
తేది:12-07-2023 **యం.జ్ఞానాంబ,**
**అడ్వకేట్,**
**ప్లాట్ నెం.406, జి.జె.యం.ఆర్.రెసిడెన్సీ,**
**జి.వి.ఆర్.నగర్, విజయవాడ-520003,**
**సెల్ నెం.9440183394.**

## పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ రాళ్లపల్లి లక్ష్మణ స్వామి (చిన్నపురం డాక్టర్) వితరణతో స్థానిక జైహింద్ హైస్కూల్లో ఆదివారం నిర్వహించబోయే మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సహాయ ఫౌండేషన్ ఛైర్మన్ ఉస్మాన్ భాషా పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక జైహింద్ హైస్కూల్ లో యేర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మట్లాడుతూ ఇంటికో మొక్క ప్రతి పౌరుని బాధ్యత అనే నినాదంతో పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా 26 రకాల, 30 వేల మొక్కలు మచిలీపట్నం వ్యాప్తంగా ఉన్న పాఠశాల, కళాశాలల విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. ఉచిత మొక్కల పంపిణీ కార్యక్రమములో పాల్గొని విజయవంతం చేయాలని సహాయ ఫౌండేషన్ మచిలీపట్నం కో ఆర్డినేటర్ బొమ్మిడి అయ్యప్ప స్వామీ పిలుపునిచ్చారు. మచిలీపట్నానికి చెందిన హైస్కూల్,కళాశాలలో విద్యార్థులకు మొక్కల పంపిణీ కి ఉద్దేశించిన టోకెన్లు ఇప్పటికే ఆయా విద్యా సంస్థల అధినేతలు, ప్రిన్సిపాల్‌లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జైహింద్ హైస్కూల్ హెచ్ఎం ఎన్ఎవిఎస్ సూర్యనారాయణ, చిన్నాపురం డాక్టర్ రాళ్లపల్లి లక్ష్మణ స్వామి, ప్రముఖ ఆర్ ఎం పి వైద్యులు అబ్బాస్,సహాయ ఫౌండేషన్ మీడియా విభాగం ఛైర్మన్ కాగిత శంకర సాంబశివరావు పాల్గొన్నారు.



## పంచాయతీ కార్యదర్శికి సత్కారం

ప్రజాశక్తి- ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలోని మల్లాయి చిట్టూరు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన కె.వి.సోమేశ్వరరావు ఇటీవల జరిగిన బదిలీలో భాగంగా మొవ్వ మండలానికి బదిలీపై వెళ్లారు. ఈ నేపథ్యంలో శుక్రవారం పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ ఆవుల రేవతి - ఆవుల ధర్మ వెంకట నరసయ్య, వార్డు మెంబర్లు దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. గ్రామాభివద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ గుత్తికొండ కిషోర్, కార్యదర్శి బోలెం అర్జునరావు, వార్డు సభ్యులు నరహరశెట్టి విజయరాణి, చింతల నాగబాబు, గుత్తి ఆంజనేయులు, గరికపాటి కాళహస్త్రమ్మ, కుంపటి వెంకటేశ్వరరావు, కుంపటి ధనలక్ష్మి, వీర వెంకట జేజమ్మ, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నేడు 'భవిష్యత్‌కు గ్యారెంటీ' బస్సు యాత్ర

ప్రజాశక్తి-ఘంటసాల : భవిష్యత్తుకు గ్యారెంటీ కృష్ణాజిల్లా బస్సు యాత్రలో భాగంగా శనివారం ఉదయం 9 గంటలకు మండలి బుద్ధ ప్రసాద్ సారథ్యంలో అవనిగడ్డ నియోజకవర్గం శ్రీకాకుళంలో ప్రారంభమవుతుందని టిడిపినాయకులు తెలిఆపరు. రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి అతిరథ మహారథులు పాల్గొనే ఈయాత్రలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని కోరారు.

## గడువులోగా ప్రభుత్వ భవనాల పూర్తికి చర్యలు

● కలెక్టర్ పి.రాజాబాబు

ప్రజాశక్తి కలెక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల కింద చేపట్టిన నూతన గ్రామ/వార్డు సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్ ల నిర్మాణాలను ప్రభుత్వం సూచించిన నిర్ణీత గడువులోగా పూర్తిచేయుటకు చర్యలు తీసుకుంటున్నట్లు కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె ఎస్ జవహర్ రెడ్డి శుక్రవారం ఉదయం వెలగపూడి సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాల పురోగతి, వైద్య ఆరోగ్యశాఖ, జగనన్న విద్యా కానుక, పాఠశాలల్లో విద్యార్థుల హాజరు, నాడు నేడు, స్త్రీ, శిశు సంక్షేమ, జగనన్నకు చెబుదాం, ఆడుదాం ఆంధ్ర తదితర అంశాలపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ ను కలెక్టరేట్ బంగ్లా నుండి పాల్గొని సిమెంట్ కొరత కారణంగా భవనాల నిర్మాణాల్లో కాస్త జాప్యం జరుగుతుందని, పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించారు. అలాగే గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో ప్రకారం బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండేలా చర్యలు చేపడుతున్నామని, గత రెండు రోజులుగా సచివాలయాలు, పాఠశాలలను తనిఖీ చేసి బడికి రాని విద్యార్థుల వివరాలను వాలంటీర్ల సర్వే ద్వారా తెలుసుకుని, వారంతా బడికి వచ్చేలా కషి చేస్తున్నట్లు చెప్పారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆఒ తాహేరా సుల్తానా, డి ఎం హెచ్ ఓ డాక్టర్ గీతాబాయి, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సువర్ణ, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా కోచ్ ఝాన్సీ లక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటిల్లో చల్లపల్లి విద్యార్థులకు సీట్లు



ఎంపికైన చల్లపల్లి మండల విద్యార్థులు

ప్రజాశక్తి-చల్లపల్లి : మండల పరిధిలోని కొత్త మాజేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన తెనాలి జెస్సికా నూజివీడు ట్రిపుల్ ఐటీలో సాధించారు. అలాగే చల్లపల్లి కి చెందిన విద్యార్థి షేక్ షాహెదుల్ ఖాన్ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించి ఉత్తమ ప్రతిభ కనబరిచి ఒంగోలులో ఐటి సీట్ సాధించారు. వీరిని ఎంఈఓ వెంకటేశ్వరరావు అభినందించారు.అలాగే స్థానిక సెయింట్ మదర్ థెరిస్సా ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ముగ్గురు ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించారు. ఆలపాటి కౌశిక్ కుమార్ ఒంగోలులో సీటు సాధించాడు. బత్తుల ఐశ్వర్య రాణి నూజివీడులో సీటు సాధించగా, జి.వర్షిణి ఒంగోలులో సీటు సాధించింది. ప్రతిభ చూపిన విద్యార్థినీ, విద్యార్థులను మదర్ థెరిస్సా స్కూల్ కరస్పాండెంట్ ఆంధ్ర గోమ్స్, ప్రిన్సిపాల్ ప్రశాంతి గోమ్స్ అభినందించారు. ప్రజాశక్తి - మొవ్వ : మొవ్వ మండలపరిధిలో ఇద్దరు విద్యార్థులకు ట్రిబుల్ ఐటి కళాశాలలో సీట్లు లభించాయి. ఈ మేరకు ఆయా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు బండి రమాదేవి (కాజ), సిహెచ్ వి సుబ్రహ్మణ్యేశ్వర రావు (భట్ల పెనుమర్రు) లు శుక్రవారం విలేకరులకు తెలిపారు. కాజ హైస్కూల్ నుంచి షేక్ మస్తాన్ అలీ నూజివీడు ట్రిబుల్ ఐటీ కళాశాలలో, భట్లపెనుమర్రు హైస్కూల్ విద్యార్థిని సుంకర నాగ అక్షయ ట్రిబుల్ ఐటీ ఒంగోలు క్యాంపస్ లో సీట్లు లభించాయి. వీరిద్దరిని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు. వీరిద్దరూ పదవ తరగతిలోమండల స్థాయిలో మొదటి రెండు స్థానాలు సాధించుకున్నారు. ప్రజాశక్తి-గూడూరు : గూడూరు మండలంలోని గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మల్లవోలు గ్రామ విద్యార్థులు పదవ తరగతిలో 562 మార్కులు సాధించి ట్రిబుల్ ఐటిలో సీట్లు కైవసం చేసుకున్నారు. తలారి శ్రీవిద్య, వి మనోజ్ కుమార్ లకు ట్రిబుల్ ఐటిలో సీట్లు సంపాదించినందు వల్ల వారిని గ్రామ సర్పంచ్ బొర్రా సాంబశివరావు ఆర్బికే చైర్మన్ పర్లం మహాలక్ష్మి నాయుడు, పాఠశాల విద్యా చైర్మన్ పంచకర్ల నరసింహారావు,ప్రధానోపాధ్యాయులు కాసాని అరుణ అభినందించారు.



గుడూరు మండల విద్యార్థులు

ఎంపికైన మొవ్వ మండల విద్యార్థులు



జ్యోతి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

## జ్యోతికి పలువురు నివాళి

ప్రజాశక్తి-పమిడిముక్కల : ఈఎంపీ జ్యోతి మరణం ఆమె కుటుంబానికి తీరని లోటని పమిడి ముక్కల మండల ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్ అన్నారు. ఎన్నారై ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మృతిచెందిన జ్యోతి పార్థివదేహాన్ని శుక్రవారం ఉయ్యూరు తీసుకురాగా ఆయన సందర్శించి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో పమిడిముక్కల మండల ఉపాధ్యక్షులు గంజాల సీతారామయ్య, హనుమంతపురం సర్పంచ్ కలపాల రాంబాబు, ముళ్ళపూడి నాగార్జున తదితరులు ఉన్నారు.

## సంక్షేమ బోర్డును కొనసాగించాలని వినతి

ప్రజాశక్తి - గుడివాడ : భవన నిర్మాణ కార్మిక సంఘం సంక్షేమ బోర్డుని అమలు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రేపాని కొండ అన్నారు. ఈసందర్భంగా శుక్రవారం గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీ వేంకటేశ్వర రావు (నాని)కి వినతి పత్రాన్ని అందజేయడానికి స్థానిక సిఐటియు కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. కొడాలి నాని లేకపో వడంతో వినతిపత్రాన్ని అక్కడ ఉన్న పోలీసులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రేపాని కొండ మాట్లా డుతూ వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భవన నిర్మాణ కార్మిక సంఘం సంక్షేమ బోర్డుని ఆపేయడం జరిగిందన్నారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డుని కొనసాగించాలని పెండింగ్ లో ఉన్న క్లెయిమ్ లను, కార్డులను వెంటనే రిలీజ్ చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన 1214 మెమోని రద్దుచేసి సంక్షేమ పథకాలను అమలు చేయాలన్నారు. అలాగే ప్రభుత్వం మళ్లించిన 1280 కోట్లను బోర్డుకి జమచేయాలన్నారు. 60 సంవత్సరాలు నిండిన కార్మికులు విధులలో ఉన్నంతకాలం పరిహారాలు చెల్లించాలన్నారు. అంతేకాకుండా 60 సంవత్సరాలు దాటిన కార్మికులకు మరణించినప్పుడు పరిహారాలు అందేలా సంక్షేమ బోర్డు పథకాలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యు ఏడుకొండలు, ఎండి హుసేన్, కె కష్ణచంద్రశేఖర్, చల్లా నాగరాజు, టి.వెంకటేశ్వరమ్మ, మల్లేష్, కాటం ఆగమన రాజు, టి విజయ్ కుమార్, ఎస్ కె కరీముల్లా, సిహెచ్ నరసయ్య, అల్లంపల్లి లక్ష్మి , ఎం నారాయణ రావు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.



కార్మికులను అడ్డుకుంటున్న పోలీసులు



వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

## స్వచ్ఛ సుందర చల్లపల్లి ఆధ్వర్యంలో హరితహారం

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లిలో స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యకర్తలు జాతీయ రహదారి - 216కు హరిత హారం చుట్టే కార్యక్రమం చేపట్టారు.చల్లపల్లి గ్రామ పరిధిలో ఉన్న నేషనల్ హైవేకు ఇరువైపులా నాలుగు కిలోమీటర్లు పొడవునా 1,500 మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగుతోంది.శుక్రవారం తెల్లవారుఝామున స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యకర్తలు, ద్విచక్ర వాహన మెకానికులు కలిసి 200 మొక్కలు నాటారు.స్వచ్ఛ సుందర చల్లపల్లి కన్వీనర్ డాక్టర్ డి.ఆర్.కె.ప్రసాద్ మాట్లాడుతూ చల్లపల్లిలో ప్రధాన రహదారులకు ఇరువైపులా 25 వేల మొక్కలు నాటినట్లు తెలిపారు.ఇప్పుడు జాతీయ రహదారి పక్కన నాలుగు కిలోమీటర్లు, శివరామపురం - వెంకటాపురం రెండు కిలోమీ టర్లు, చల్లపల్లి - నడకుదురు రోడ్డు నాలుగు కిలోమీటర్లు మొత్తం పది కిలోమీటర్లు రహదారికి పచ్చ తోరణం చుట్టే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. స్వచ్ఛ కార్యకర్తలు మాట్లాడుతూ డీఆర్కే ఆధ్వర్యంలో గ్రామంలో పచ్చదనం పరివ్యాప్తి చేసే మహా పర్యావరణహిత యజ్ఞంలో భాగస్వాములు కావటం తమ అదష్టమన్నారు.

## టిడిపి చైతన్య రథయాత్రకు స్వాగతం



ప్రజాశక్తి - మొవ్వ : పామర్రు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ శుక్రవారం నిర్వహించిన భవిష్యత్ గ్యారంటీ చైతన్య రథ యాత్రకు మొవ్వ మండ లంలోని అవురిపూడి గ్రామంలో టిడిపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అవురిపూడి, పాలంకిపాడు, కోసూరు, పెదముత్తేవి, కొండవరం, మూల పాలెం, మొవ్వ, కూచిపూడి, బార్లపూడి లమీదుగా పమిడిముక్కల మండలంలోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా పామర్రు నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త కుమార్ రాజా ప్రసంగిస్తూ భవిష్యత్ గ్యారంటీ కోసం తెలుగుదేశం ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోను వివరిస్తూ వాటి అమలులో తాము ముందుంటామని స్పష్టం చేశారు. ఈ బస్సు చైతన్య యాత్రలో మండల పార్టీ అధ్యక్షుడు లింగమనేని రామలింగేశ్వర రావు, కృష్ణా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ గద్దె అనురాధ, కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నన్నపనేనివీరేంద్ర, కృష్ణాజిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు పెదపూడి ఆనందబాబు, కూచిపూడి గ్రామ శాఖ అధ్యక్షుడు వీరంకి తులసీదాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు గ్రామాలలో అంబేద్కర్, జగజీవన్ రామ్, అల్లూరి సీతారామరాజు, ఎన్టీఆర్ విగ్రహాలకు నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## మండలిపురంలో 'జనం కోసం జనసేన'

ప్రజాశక్తి-అవనిగడ్డ : జనం కోసం జనసేన పార్టీ చేపట్టిన కార్యక్రమం 13వ రోజు పట్టణ పరిధిలోని మండలిపురంలో నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషుబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడంతోపాటు ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మునిపల్లి శ్రీలక్ష్మి కమ్మిలి సాయి, భార్గవ్, అశ్వరావు పాలెం ఉప సర్పంచ్ ఎక్క టి నాగరాజు, పార్టీ నాయకులు తుంగల నరేష్ కోసూరి, అవినాష్ గౌస్, కాటమ నందగోపాల్ పాల్గొన్నారు. అలాగే పట్టణ పార్టీ అధ్యక్షులు రాజనాల వీరబాబు ఆధ్వర్యంలో అవనిగడ్డ రెండో వార్డులో జనం కోసం జనసేన కార్యక్రమం నిర్వహించారు. మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బొచ్చు శ్రీహరి, భోగిరెడ్డి నాగేశ్వరరావు, పార్టీ నాయకులు చందు, బాబు పాల్గొన్నారు

## రథయాత్రకు తరలిన నాయకులు

ప్రజాశక్తి-పెదపారుపూడి: పామర్రు నియోజకవర్గంలో మంటాడ నుండి ప్రారంభమైన భవిష్యత్తుకు గ్యారంటీ చైతన్య రథయాత్రకు పెదపారుపూడి మండలం నుండి టిడిపి నాయకులు యలమర్రులో సమావేశమై అక్కడనుండి బస్సు యాత్రకు బయలుదేరి వెళ్లారు. ఈ యాత్రకు మండల పార్టీ అధ్యక్షులు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబులు జండాలు ఊపి ప్రారంభించారు. యలమర్రు సర్పంచ్ కొల్లూరు అనూష, టిడిపి మహిళా విభాగం మండల నాయకురాలు నత్తవాణి, నాయకులు సురపునేని వెంకట సత్యనారాయణ, చెరుకూరి విజయ్ కుమార్, కలపాల కిషోర్ పాల్గొన్నారు.

## ఓట్ల నమోదుపై అవగాహన అవసరం : కలెక్టర్ డిల్లీరావు



మాట్లాడుతున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీ రావు

**ప్రజాశక్తి- నందిగామ :** ఓట్ల నమోదుపై ఇంటింటి సర్వే బూత్ లెవల్ అధికారులకు పూర్తిగా అవగాహన ఉండాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం నందిగామలో ఆర్ ఎస్ గార్డెన్‌లో ఇంటింటి సర్వేపై బూత్ లెవల్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీ రావు మాట్లాడుతూ ఓట్ల నమోదులో తప్పులు తడకలు లేకుండా సరి చేసుకోవాలని సూచించారు. నెలరోజుల పాటు ఇంటింటికి తిరిగి ఓట్ల సర్వే చేసి చేర్పులు మార్పులు చేయాలని కోరారు. ఓట్ల నమోదుపై ఆధార్ నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో ఏ రవీందర్‌రావు , జిల్లా రెవెన్యూ అధికారి మోహన్ కుమార్, నందిగామ తహశీల్దార్ ఎస్.నరసింహరావు, నందిగామ మున్సిపల్ కమిషనర్ జయరాం, చందర్లపాడు తాసిల్దార్ సుశీల, వీరులపాడు తాసిల్దార్ ఆశ్యా నాయక్, కంచికచర్ల తహశీల్దార్ పలువురు అధికారులు బూతు లెవల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఫుట్ పెట్రోలింగ్

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సిఐ సుబ్రహ్మణ్యం, సిబ్బందితో కలిసి శుక్రవారం ఫుడ్ పెట్రోలింగ్ నిర్వహించారు. వన్‌టౌన్ పాతబస్తీలోని వించిపేట, గాంధీబొమ్మల సెంటర్, జోడు బొమ్మల సెంటర్, బ్రాహ్మణ మఠం, టిహెచ్‌ఎం స్కూల్, సయ్యద్ అప్పలస్వామి కాలేజీ ప్రాంతాలలో అసాంఘిక శక్తుల ఆట కట్టించేందుకు ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించినట్లు సిఐ సుబ్రహ్మణ్యం తెలిపారు.

**పేకాటరాయుళ్ళ అరెస్టు; రూ. 82 వేలు స్వాధీనం :** టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆంజనేయ వాగు ప్రాంతంలో ఈనెల 13వ తేదీ రాత్రి ఓ ఇంటిలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు ఏడుగురిని టూటౌన్ పోలీసులు దాడిచేసి పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 82,560లు నగదు, 52 పేక ముక్కలు స్వాధీనపర్చుకున్నట్లు ఎస్.ఐ. షబీర్ అహ్మద్ శుక్రవారం కేసు నమోదు చేశారు. పేకాట రాయుళ్ళను అరెస్టుచేసి, దర్యాప్తు చేపట్టారు.

**గంజాయి స్వాధీనం; ముగ్గురు అరెస్టు :** టూటౌన్ పోలీసులు ముగ్గురి వద్ద నుంచి రెండు కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని శుక్రవారం అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివ రాల మేరకు విజయవాడ రూరల్ అంబాపురంకు చెందిన పాటి తేజ (షేక్ రహీం), గొల్లపాలెం గట్టు, కొత్తపేటకు చెందిన సయ్యద్ గౌస్, క్వారీ రోడ్డు, గొల్లపాలెం గట్టుకు చెందిన జొన్నా డ కృష్ణ వంశీలు ఈనెల 13వ తేదీ సాయంత్రం ఎర్రకట్ట రైల్వే బ్రిడ్జి క్రింద గంజాయి కలిగి అమ్ముతుండగా టూటౌన్ సిఐ ఎ. సుబ్రహ్మణ్యం వారి సిబ్బందితో దాడిచేసి ఒక్కొక్కరికి వద్ద నుంచి రెండు కేజీల గంజాయి స్వాధీనపర్చుకుని, అరెస్టు చేశారు.

## 16న జిల్లా స్థాయి చెస్ ఎంపికలు

**ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ :** కృష్ణా జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీన పోరంకిలోని గ్రీన్ స్కూల్‌లో జిల్లా స్థాయి చెస్ పోటీలు సెలక్షన్స్ జరుగుతాయని అసోసియేషన్ సెక్రటరీ యన్.యం.ఫణికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో పాల్గొనేవారు తప్పకుండా ఎపిచెస్ డాట్ ఓఆర్‌జిలో తమ పేర్లను శనివారం రాత్రి 8 గంటలలోపు నమోదు చేసుకోవాలన్నారు. స్పాట్ ఎంట్రీలు ఉండవని తెలిపారు. ఈ టోర్నమెంట్ నుండి నలుగురిని ఎంపిక చేసి రాష్ట్రస్థాయి పోటీలకు పంపించనున్నట్లు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 27 నుండి 30వ తేదీ వరకు విజయనగరంలో జరిగే రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌లో కృష్ణాజిల్లా జట్టు తరపున పాల్గొంటారని తెలిపారు. వీటికి సంబంధించిన ఇతర వివరాలకు 9700 775 220 లేదా 9247 153 387 ఫోన్ నెంబర్ల ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ అవార్డుల ఎంపికకు స్వచ్ఛ గ్రామాలుగా సిద్ధం చేయండి : డిపిఓ



**ప్రజాశక్తి - విజయవాడ :** కేంద్ర ప్రభుత్వంచే ఎంపిక చేయబడే స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ అవా ర్డులు పొందేందుకు స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్ది సిద్ధం చేయాలని జిల్లా పంచాయతీ అధికారి టి.ఎస్.జయచంద్ర గాంధీ అన్నారు. నగరంలోని పింగళి వెంకయ్య స్పందన సమావేశ మందిరంలో శుక్రవారం ఎంపిడివోలు, ఆర్‌డబ్ల్యుఎస్ పంచాయతీరాజ్ అధికారులతో డిపివో జయచంద్ర గాంధీ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ డి.వి. రమణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఓ గాంధీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంచే గ్రామాలకు ప్రకటించే స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ అవార్డుల ఎంపికకు కేంద్ర బృంద పరిశీలకులు ఈనెల 19వ తేది నుండి 25వ తేది వరకు గ్రామాలలో పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నారన్నారు. జిల్లాలో ఇప్పటికే 15 గ్రామ పంచాయతీలను ఉత్తమ పంచాయతీలుగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్‌లో భాగంగా గ్రామాలలో అమలు జరుగుతున్న శానిటేషన్, పరిసరాల పరిశుభ్రత, తడిపొడి చెత్త వేరు చేసే విధానం, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు, వ్యక్తిగత, సామూహిక మరుగు దొడ్లు, డ్రైనేజీ వ్యవస్థ ప్రతి గ్రామాన్ని చెత్త రహిత గ్రామంగా తీర్చి దిద్దేందుకు మండల గ్రామ స్థాయి అధికారులు ప్రణాళికా బద్ధంగా తదితర కార్యక్రమాల అమలును పరిశీలించడం జరుగుతుందన్నారు. సమా వేశంలో మండలాభివృద్ధి అధికారులు, ఇవోఆర్ డిలు, ఎఇ ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు ఉన్నారు.

## గృహ నిర్మాణాలకు కాంట్రాక్టర్లు సిద్ధంగా ఉండాలి



**ప్రజాశక్తి - విజయవాడ :** సీఆర్‌డిఏ పరిధిలోని అమరావతి ప్రాంత లేఅవుట్లలో గృహ నిర్మాణాలను చేపట్టేందుకు కాంట్రాక్టర్లు సిద్ధంగా ఉండాలని హౌసింగ్ కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ యం.శివప్రసాద్, జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. సీఆర్‌డిఏ పరిధిలో పేదలకు కేటాయించిన లేఅవుట్లలో గృహ నిర్మాణాలను చేపట్టేందుకు ముందుకు వచ్చిన ఆసక్తి కలిగిన కాంట్రాక్టర్లతో శుక్రవారం నగరంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో హౌసింగ్ కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ యం. శివప్రసాద్, జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, నగర పాలక సంస్థ మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్, జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ సిఆర్‌డిఏ పరిధిలో 737 ఎకరాల విస్తీర్ణంలో 14 లేఅవుట్లలో జిల్లాకు చెందిన 23,658 మంది లబ్ధిదారులకు స్థానిక ప్రజాప్రతినిధులు అధికారుల చేతుల మీదగా పట్టాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. వీటిలో విజయవాడ తూర్పు నియోజకవర్గంలోని 7,800, పశ్చిమ నియోజకవర్గంలోని 7,354, సెంట్రల్ నియోజకవర్గంలోని 8,504 లబ్ధిదారులు ఉన్నారన్నారు. వీరికి అనంతవరం, కురగల్లు, మందడం, నిడమర్రు, పిచ్చికపాలెం వద్ద లబ్ధిదారులకు లేఅవుట్లను కేటాయించడం జరిగిందని ఆయా లేఅవుట్లలోని జగనన్న కాలనీలలో గృహ నిర్మాణాలను చేపట్టేందుకు కాంట్రాక్టర్లు సిద్ధంగా ఉండాలన్నారు. సమావేశంలో నగరపాలక సంస్థ అడిషనల్ కమీషనర్ సత్యవతి, అమిత వెంచర్స్, సతీష్ కన్‌స్ట్రక్షన్స్, జెఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్, అంజనా కన్‌స్ట్రక్షన్స్, కాంట్రాక్టర్లు శ్రీనివాస్‌రెడ్డి నారాయణరెడ్డి, బాస్కర్‌రెడ్డి సందీప్ కుమార్ గుప్తా పాల్గొన్నారు.

## ఆస్టర్, రమేష్ హాస్పిటల్స్ కలయికతో వినూత్న శకం ప్రారంభం




**ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ :** అత్యంత ప్రతిష్టాత్మకమైన రెండు వైద్య దిగ్గజాలు ' ఆస్టర్ ', రమేష్ హాస్పటల్స్‌ల కలయికతో ఆరోగ్య సంరక్షణలో ఒక వినూత్న శకాన్ని ప్రారంభించినట్లు ఆస్టర్ రమేష్ హాస్పటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పోతినేని రమేష్‌బాబు తెలిపారు. రింగురోడ్డు వద్ద గల హెటల్ నోవాటెల్ నందు శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్‌బాబు మాట్లాడుతూ ప్రముఖ బహుళ జాతి ఆరోగ్య సంరక్షణ సంస్థ ఆస్టర్ డిఎం హెల్త్ కేర్, రాష్ట్రంలో నాణ్యమైన హెల్త్ కేర్ సర్వీసులు అందిస్తున్న రమేష్ హాస్పటల్స్ ప్రజలకు సమగ్రమైన ఆరోగ్య సంరక్షణ అందించే క్రమంలో 2016 నుండి కలిసి పనిచేయడం ప్రారంభించాయని తెలిపారు. ఆస్టర్ హెల్త్ కేర్ వ్యవస్థాపక చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అజాద్ మూపెన్ మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా నాణ్యమైన వైద్య సేవలు అందిం చడంలో రమేష్ హాస్పటల్స్ కీలకమైన కృషి చేసిందన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ట్రాన్స్‌ప్లాంట్ సర్జరీలు, ఆంకాలజీ వైద్య విభాగంలో టెర్షరీ, క్వార్టర్నరీ శ్రేణి వైద్య సంరక్షణా సదు పాయాలను ఈప్రాంతంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆస్టర్ డిఎం హెల్త్ కేర్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నితీష్ శెట్టి మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలోనే ఒక ప్రధాన బహుళ జాతి ఆరోగ్య సంరక్షణ సంస్థగా ఆస్టర్ రమేష్ ఆసుపత్రులు మందంజలో ఉండే విధంగా లక్ష్యం పెట్టుకున్నామని అన్నారు. ఈ సమావేశంలో ఆస్టర్ రమేష్ హాస్పటల్స్ చైర్మన్ ఎం.ఎస్. రామమోహన్‌రావుచ ఆస్టర్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ సునీల్ కుమార్, రీజనల్ ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దేవానంద్, డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాయపాటి మమత, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ పావులూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.




## 16న 'జీవన రేఖలు' ఏకవర్ణ చిత్రాల ప్రదర్శన



**ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ :** ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీన నగరంలోని బాలోత్సవ్ భవన్‌లో ఏకవర్ణ చిత్రాల ప్రదర్శన నిర్వహించనున్నట్లు ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ సభ్యులు అనుమకొండ సునీల్ కుమార్, స్ఫూర్తి శ్రీనివాస్ తెలిపారు. బాలోత్సవ్ భవన్‌లో శుక్రవారం ఉదయం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయవాడ నగర పరిసర ప్రాంతాలకు చెందిన కళాయజ్ఞ పోటీల్లో పాల్గొన్న 20 మంది చిత్రకారుల నుండి ఒక్కొక్కరికి మూడు చిత్రాల చొప్పున జీవన రేఖలు అనే టైటిల్‌తో ఈ ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రదర్శన ఆదివారం ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం వరకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా ఎంఇఎంఇ ఇండస్ట్రీస్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు బాయన వెంకట్రావు, ప్రారంభిస్తారన్నారు. ప్రముఖ చిత్రకారులు శేషబ్రహ్మం, మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు పిన్నమనేని మురళీకృష్ణ, పోలవరపు సాంస్కృతిక సమితి నాయకులు గోళ్ళ నారాయణ రావు ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో భాగంగా నేటితరం చిన్నారులు, యువతర చిత్రకారులకు నీటివర్ణ చిత్రాలు గీయడంపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఏలూరుకు చెందిన ప్రముఖ చిత్రకారుడు మధుసూదనరావుతో ప్రత్యేకంగా లైవ్ డిమాన్‌స్ట్రేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విజయవాడ నగరం, పరిసర ప్రాంతాలకు చెందిన కళాకారులు, కళాభిమానులు, యువత ఉపయోగించుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

ఎన్ఎస్ఎం స్కూల్ స్వర్ణోత్సవాల సందర్భంగా

## 16న నగరంలో గోల్డెన్ రన్

**ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ :** ఎన్ఎస్ఎం పబ్లిక్ స్కూల్ స్థాపించి యాభై సంవత్సరాలు జరుపుకుం టున్న సదర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీన ' గోల్డెన్ రన్ ' నిర్వహిస్తున్నట్లు స్కూల్ ప్రిన్సిపాల్ రాయప్పరెడ్డి తెలిపారు. పటమటలోని పాఠశాల కాన్ఫరెన్స్‌హాల్‌లో శుక్రవారం ఉదయం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ మొదట నల్లూరి వారి సెయింట మాథ్యూ పబ్లిక్ స్కూల్‌గా గన్నవరంలో నెలకొల్పా రన్నారు. తరువాత 1974 నుండి స్వతంత్రంగా సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ వారి అనుమతితో సొసైటీ ఆఫ్ మాంట్‌ఫోర్ట్ బ్రదర్స్ ఆఫ్ సెయింట్ గాబ్రియల్ ఆధ్వర్యంలో పటమటలో ఏడు ఎకరాల విస్తీర్ణంలో నెలకొల్పినట్లు తెలిపారు.



## దుర్గమ్మను దర్శించుకున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మను మాజీ కేంద్ర మంత్రి, బి.జె.పి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం శ్రీ అమ్మవారి దర్శనార్థం ఆలయానికి విచ్చేశారు. ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం ఆలయ వేదపండితులు వీరికి వేదాశీర్వచనం చేసి శ్రీ అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం అందజేసారు.

## కృష్ణా వర్సిటీ విసికి కెబిఎన్ యాజమాన్యం శుభాకాంక్షలు

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతిగా నియమితులైన ఆచార్య జ్ఞానమణికి కాకరపర్తి భావనారాయణ కళాశాల యాజమాన్యం శుభాకాంక్షలు తెలిపింది. ఈ మేరకు ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించిన ఆచార్య జ్ఞానమణిని ఆయన కార్యాలయంలో కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు, ప్రిన్సిపాల్ డాక్టర్ వి నారాయణరావులు కలిసి శుక్రవారం శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆచార్యునిగా, ప్రిన్సిపాల్‌గా పనిచేసిన ఆచార్య జ్ఞానమణి రానున్న కాలంలో కృష్ణా విశ్వవిద్యాలయ అభ్యున్నతికి మరింత పాటుపడతారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## జెడ్‌పిహెచ్ఎస్ విద్యార్థులకు ట్రిపుల్ ఐటి సీట్లు





**ప్రజాశక్తి తిరువూరు :** తిరువూరు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థునులు ట్రిబుల్ ఐటిలో సీట్లు సాధించారు. గురువారం ప్రకటించిన ట్రిబుల్ ఐటి ప్రవేశ ఫలితాల్లో తమ విద్యార్థినులు పిట్టాస్ఫూర్తి నూజివీడు, షేక్ ముబీ నా ఒంగోలు ట్రిబుల్ ఐటి కళాశాలలో సీటు అర్హత సాధించారని పాఠశాల ప్రధానో పాధ్యాయులు పి.సత్య నారాయణరాజు తెలి పారు. ఈ సందర్భంగా ప్రధానోపా ధ్యాయుల తో పాటు ఉపాధ్యాయినీలు ఇరువురి బాలికల ను శుక్రవారం పాఠశాలలో అభినందించారు.